
సాక్షి 24|7
సూర్యాపేట
మంగళవారం 29-8-2017





వరుణుడిపై ఆశలు

- జిల్లాలో భారీ వర్షాలు లేక చెరువులు, కుంటలు వెలవెల
- ఈ సారి 1,264 చెరువుల్లో చేప పిల్లల పెంపకానికి నిర్ణయం
- 4.88కోట్ల పిల్లలు వేసేందుకు ప్రణాళికలు
- 200 చెరువుల్లో మాత్రమే నీళ్లు
- మిగిలిన వాటిలో అంతంతే..
- పాలుపోని స్థితిలో అధికారులు

అర్వపల్లి(తుంగతుర్తి) : తొలకరి సీజన్ మొదలై మూడు నెలలు గడుస్తున్నా వర్షాభావ పరిస్థితుల వల్ల జిల్లాలో చెరువులు, కుంటల్లోకి పెద్దగా నీళ్లు రాలేదు. వచ్చిన మోస్తరు వర్షాలతో కొన్ని చెరువులు మాత్రమే నిండాయి. దీంతో చేప విత్తనం సిద్ధంగా ఉన్నా వదల్లేని పరిస్థితి. భారీ వర్షాలు రాకపోతే అన్ని చెరువులు, కుంటల్లో చేప పిల్లలు వదలడం కష్టమే. జిల్లాలో గతంలో కంటే ఈసారి రెట్టింపు స్థాయిలో చేప పిల్లలు వదలాలని మత్స్యశాఖ అధికారులు భావిస్తుండగా నీళ్లు మాత్రం పెద్దగా లేవు. వచ్చే నెల మొదటి వారం తర్వాత చేపపిల్లలు వేయాలని నిర్ణయించారు. పరిస్థితులు ఇలాగే ఉంటే ప్రభుత్వ - మిగతా 2లో ▶

పనులు వేగవంతం చేయాలి

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- ఇమాంపేటలో 'మిషన్ భగీరథ' పనుల పరిశీలన



ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలనే సంకల్పంతో చేపట్టిన మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశించారు. సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామం వద్ద కొనసాగుతున్న ఆ పథకం పనులను కలెక్టర్ సురేంద్రమోహన్‌తో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. వచ్చే ఏడాది జనవరి1 నుంచి ప్రజలకు మంచినీరు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

- సూర్యాపేటరూరల్ - వివరాలు 16లో

ముందస్తు ప్రణాళిక ముఖ్యం

- టీఎస్‌పీఎస్సీ సభ్యుడు వివేక్
- ప్రజామిత్ర పోలీస్ ఆధ్వర్యంలో విజ్ఞాన సదస్సు



ముందస్తు ప్రణాళిక ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు టి.వివేక్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ డిగ్రీకళాశాలలో ప్రజామిత్ర పోలీస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన విజ్ఞాన సదస్సులో ఎస్పీ పరిమళహననూతన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్స్‌కు ప్రిపేరయ్యేటప్పుడు పుస్తకాల ఎంపిక ప్రధానమన్నారు.


- సూర్యాపేటటౌన్ - వివరాలు 7లో

విద్యుత్ చోరులూ..
తస్మాత్ జాగ్రత్త..!

- ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న విద్యుత్ చౌర్యం కేసులు
- మొదటిసారి పట్టుబడితే జరిమానాతో సరి
- రెండోసారి చౌర్యానికి పాల్పడితే నేరుగా జైలుకే
- ఒకేరోజు నలుగురిని అరెస్ట్ చేసిన విద్యుత్ శాఖ విజిలెన్స్ పోలీస్



నల్లగొండ : విద్యుత్ చౌర్యంతో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందడం లేదు. ప్రభుత్వానికి ఏటా కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. అధికారుల ఉదాసీన వైఖరి కూడా విద్యుత్ చౌర్యానికి ఆజ్యం పోస్తోంది. ఎలక్ట్రానిక్ మీటర్లు.. అనేక జాగ్రత్తలు పాటించినా విద్యుత్ చౌర్యా న్ని కట్టడి చేయలేకపోతున్నారు. గడిచిన నాలుగేళ్లలో ఉమ్మడి జిల్లాలో నమోదవుతున్న కేసులే అందుకు నిదర్శనం. సాధారణంగా వి ద్యుత్ కనెక్షన్ల సంఖ్య, వాటి లోడు ఆధారంగా జిల్లాకు విద్యుత్ కోటాను నిర్ణయిస్తారు. అక్రమంగా వినియోగించే - మిగతా 2లో ▶



కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీలేదని నిరూపిస్తున్నారు ఉమ్మడి జిల్లా క్రీడాకారులు. కబడ్డీ, ఖోఖో, బాల్‌బ్యాడ్మింటన్, క్రికెట్, స్పీడ్‌బాల్ ఇలా ఎలాంటి ఆటలోనైనా సత్తా చాటుతున్నారు. పోటీల్లో పాల్గొని పతకాల పంట పండిస్తున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి క్రీడారత్నాలుగా ఎదిగి జిల్లాకే వన్నెతెస్తున్నారు. మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా వివిధ ఆటల్లో రాణిస్తున్న వారిపై ప్రత్యేక కథనాలు.

- ఇప్పటికే ఎన్నో పతకాలు కైవసం
- నేడు జాతీయక్రీడా దినోత్సవం

విజేతలు

జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఉమ్మడి జిల్లా క్రీడాకారులు

సాగర్ ప్రాజెక్టు వద్ద ఉద్రిక్తత

- వివరాలు 10లో

పల్లె.. పదవులు

- రైతుసమన్వయ సమితుల పేరిట నామినేటెడ్ పోస్టులు
- కమిటీల నియామకానికి ఉత్తర్వులు
- వచ్చేనెల 9లోగా భర్తీ చేయాలని ఆదేశాలు
- ఉమ్మడి జిల్లాలో పదవులు ఆశిస్తున్న రైతులు
- గ్రామ పంచాయతీకి 15మంది సభ్యుల ఎంపిక

సాక్షి ప్రతినిధి, నల్లగొండ : రాష్ట్ర, జిల్లా స్థాయిలోనే కాదు.. మండల, గ్రామ స్థాయిలో కూడా ఇక నామినేటెడ్ పదవుల సందడి నెలకొననుంది. ప్రభుత్వం గ్రామ, మండల, జిల్లాస్థాయిలో రైతు సమన్వయ సమితుల(ఆర్‌ఎస్‌ఎస్)ను ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చేనెల 9 లోగా జిల్లాస్థాయిలో ఈ కమిటీల నియామకాలు పూర్తి చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలు జిల్లా వ్యవసాయశాఖ అధికారులకు - మిగతా 2లో



వరుణుడిపై ఆశలు

మొదటి పేజీ తరువాయి

లక్ష్యం నెరవేరే పరిస్థితులు కనిపించడం లేదు.

భారీ వర్షాలు రాక ఇక్కట్లు

జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాధారణ వర్షపాతానికి మించే వర్షాలు కురిశాయి. కానీ భారీ వర్షాలు రాక చెరువులు, కుంటలు నిండలేదు. జిల్లాలో ఒక రిజర్వాయర్‌తో పాటు నీటి పారుదల శాఖ, గ్రామపంచాయతీల పరిధిలో 1,264 చెరువులు, కుంటలు ఉన్నాయి. వీటిలో చేపల పెంపకానికి మత్స్యశాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. సుమారు రూ. 3కోట్లు విలువ చేసే 4.88కోట్ల చేప పిల్లలను వదలడానికి టెండర్ ప్రక్రియను నిర్వహించారు. వీటిలో 50శాతం కట్ల రకం, 25శాతం రోహు, మరో25శాతం తీగ రకాల పిల్లలను పోయాల్సి ఉంది. కాగా గత ఏడాది 2.11 కోట్ల చేపపిల్లలను చెరువుల్లో వదలగా ఈసారి రెట్టింపు స్థాయిలో వేయాలని భావిస్తున్నారు. అత్యధికంగా తుంగతుర్తి నియోజకవర్గంలోనే 1.71 కోట్ల చేపపిల్లలను వదలనున్నారు.

చెరువుల్లో నీటి పరిస్థితి

జిల్లాలో 1,264 చెరువులు, కుంటల్లో చేపలు పెంచాలని నిర్ణయించగా వీటిలో 200 చెరువుల్లో మాత్రమే నీళ్లు నిండాయి. భారీ వర్షాలు రాని కారణంగా మిగిలిన 1,000పై చిలుకు చెరువులు, కుంటలు నిండలేదు. 25శాతం మేర 350, సగంమేర 500, మిగిలిన వాటిలో కొద్ది నీళ్లు మాత్రమే వచ్చాయి. అయితే ఎండలు ఇలాగే ఉంటే ఈ చెరువులు, కుంటల్లో ఉన్న నీళ్లు కూడా ఎండిపోయే పరిస్థితి ఉంది.

గోదావరి జలాలతో నింపాలని వినతి

ఎస్సారెస్పీ రెండో దశ ద్వారా గోదావరి జలాలతో చెరువులు, కుంటలు నింపాలని రైతులు, మత్స్య కార్మికులు కోరుతున్నారు. ఇటీవల మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాలతో ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు నీళ్లు వచ్చినందున జలాలను విడుదల చేయాలని కోరుతున్నారు.

నీళ్లున్న ప్రతిచోటా చేప పిల్లలు వదులుతాం



గత ఏడాది నీటి పారుదలశాఖ పరిధిలోని చెరువుల్లో మాత్రమే చేపపిల్లలు వదిలాం. ఈఏడాది అన్ని చెరువులు, కుంటల్లో పిల్లలు వదులుతాం. జిల్లాలో 4.88కోట్ల చేపపిల్లలను వదిలేందుకు ఏర్పాట్లు చేశాం. ప్రభుత్వ అనుమతి రాగానే నీళ్లున్న చెరువులు, కుంటల్లో చేపపిల్లలు వదులుతాం. నీళ్లు ఎక్కువగా లేని వాటిలో నీళ్లు రాగానే పిల్లలు వేస్తాం. నీరు రాకపోతే పరిస్థితిని ప్రభుత్వానికి నివేదిస్తాం.

- ఎం. సౌజన్య, జిల్లా మత్స్యశాఖ అధికారిణి

మోసగించిన వ్యక్తికి ఏడాది జైలు

వరంగల్ లీగల్ : పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. ఆపై అదనపు కట్నం కావాలని మూడుముళ్ల బంధానికి నిరాకరించిన వ్యక్తికి ఏడాది జైలు, రూ. 200 జరిమానా విధిస్తూ మూడో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి కె.అజేష్‌కుమార్ సోమవారం తీర్పు చెప్పారు. వివరాలు.. మేళ్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తాళ్లపాక సునీల్‌కుమార్‌కు వరంగల్ నగరంలోని తిమ్మాపూర్ బెస్తం చెరువుకు చెందిన జన్ను సంజీవరావు కుమార్తెతో పెద్దలు వివాహం చేయాలని నిశ్చయించారు. సునీల్‌కుమార్ తల్లిదండ్రులు మరణించడం వలన ఆయన ఇద్దరి అక్కల వివాహం అనంతరం పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. సోదరి పెళ్లి ఖర్చుల నిమిత్తం సంజీవరావు నుంచి రూ.3 లక్షలు తీసుకున్నాడు. తర్వాత సునీల్‌కుమార్ సంజీవరావు ఇంటి వద్దనే ఉంటూ ఉద్యోగానికి వెళ్లి వచ్చేవాడు. 2013 అక్టోబర్ 24న వివాహం చేయడానికి సంఘ పెద్దల సమక్షంలో చర్చి పాస్టర్ నిర్ణయించాడు. పెళ్లి పత్రికలు సైతం అచ్చు వేయించారు. అయితే తనకు రూ.15 లక్షల కట్నం ఇస్తేనే పెళ్లి చేసుకుంటానని, లేదంటే మరొకరిని చేసుకుంటానని తెలిపాడు. దీనిపై మామునూరు పోలీసులకు సంజీవరావు ఫిర్యాదు చేశారు. పోలీసులు సునీల్‌కుమార్‌పై కేసు నమోదు చేశారు. విచారణలో నేరం రుజువుకావడంతో జడ్జి పై విధంగా తీర్పు చెప్పారు.

విద్యుత్ చోరులూ.. తస్మాత్ జాగ్రత్త..!

మొదటి పేజీ తరువాయి


విద్యుత్ వీటి లెక్కలోకి రాదు. దీంతో జిల్లాలో రోజూ కోటాకన్నా అధికంగా విద్యుత్ వినియోగమవుతోంది. దీనివల్ల సంస్థకు అనధికారిక నష్టాలు జరుగుతున్నాయి. విద్యుత్ చౌర్యానికి పాల్పడి కేసులు నమోదవుతున్న వాటిల్లో ప్రధానంగా డైరెక్ట్ ట్యాపింగ్, డెవలప్‌మెంట్ కేసులే ఎక్కువగా ఉన్నాయి.

కేసుల లెక్కలు ఇవీ...

2014 నుంచి 2017 ఆగస్టు 28 వరకు మొదటిసారి విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారు 30,754 మంది ఉన్నారు. ఇదిలా ఉంటే రెండోసారి విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారిలో 92 మంది ఉన్నారు. వీరందరిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. విద్యుత్ చట్టం ప్రకారం ఒక వ్యక్తి ఒకసారి చౌర్యం చేస్తూ దొరికిపోతే జరిమానా చెల్లిస్తే సరిపోతుంది. అదే వ్యక్తి రెండోసారి తప్పు చేస్తూ దొరికిపోతే జరిమానాతోపాటు మూడు నుంచి ఆరు నెలలపాటు జైలుశిక్ష విధిస్తారు.

ఒకేరోజు నలుగురు...

పలుమార్లు విద్యుత్ చౌర్యానికి పాల్పడిన నలుగురు వ్యక్తులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు విద్యుత్ శాఖ విజిలెన్స్, యాంటిఫవర్ థెఫ్ట్ స్క్వాడ్ సీఐ పెరిక నాగభూషణం తెలిపారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వాయిల సింగవరంకు చెందిన ఆకారపు రాములు, బృందవనాపురానికి చెందిన పుట్ట వెంకన్న, నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం కేసీ తండాకు చెందిన రమావత్ సర్దార్, మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్‌కు చెందిన ఎరుగు సైదులను అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.



రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

మద్దిరాల (తుంగతుర్తి) : ఈ ఖరీఫ్ నుంచి కాకుండా వచ్చే ఏడాది నుంచి ఎకరాకు రూ.4వేలు ఇస్తామని.. చెప్తూ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతి గ్రామంలో రైతు సంఘాలను ఏర్పాటు చేస్తామనడం బాగానే ఉందని.. కానీ మంత్రుల చేత నామినేట్ చేయించడం బాగాలేదని అన్నారు. రైతులందరిని సభ్యులుగా చేసి ఎన్నికలు పెట్టాలే తప్పా మంత్రులతో నామినేట్ చేయించడం సరికాదన్నారు. నల్లధనం వెలికితీసి అందరి అకౌంట్లలో డబ్బులు వేస్తానని చెప్పిన ప్రధాని మోదీ.. ప్రజలను మోసం చేశాడన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఏలేటి రామక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెవిటి వెంకన్నయాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిపాటినర్సయ్య, మండల అధ్యక్షుడు ఎస్‌కె.ముజీబ్, నాగం సుధాకర్‌రెడ్డి, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొబ్బిలి వెంకన్న, రేట్నేని శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సోమిరెడ్డి, ప్రణయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లె..పదవులు

మొదటి పేజీ తరువాయి


అందాయి. వీటిని నామినేటెడ్ విధానంలో భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ఈ పదవులను పలుకుబడి ఉన్న రైతులు ఆశిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 1,159 గ్రామ పంచాయతీలున్నాయి. ఒక్కో గ్రామ పంచాయతీ పరిధిలో 15మంది సభ్యులను నియమిస్తారు. వచ్చే ఏడాది వానాకాలం, యాసంగిలో సాగు చేసే సాధారణ, ఉద్యాన పంటలకు ఎకరానికి రూ. 4 వేల చొప్పున రైతుల బ్యాంకుఖాతాలో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలులో భాగంగానే ఇటీవల సమగ్ర భూసర్వేను కూడా పూర్తి చేయించింది. ఉమ్మడి జిల్లాలో ఈ సర్వేను పూర్తి చేసి వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వానికి ఇటీవలే నివేదిక పంపారు. ఈ సర్వే ఆధారంగానే ప్రభుత్వం రైతు సమితులను ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమైంది. అధికారులు, ఈ సమితుల పర్యవేక్షణలోనే పథకాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న యోచనలో ఉంది. ముందుగా గ్రామస్థాయినుంచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఆర్‌ఎస్‌ఎస్‌లను పూర్తి చేయాలని భావిస్తోంది. ఈ దిశగానే ప్రభుత్వం వీటి ఏర్పాటుపై ఉత్వర్వులు వెలువరించింది. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో 2,62,437 మంది, సూర్యాపేటలో 1,20,504 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,02,000 మంది రైతులున్నారు. ఒక్కో గ్రామ పంచాయతీ పరిధిలో 15 మందిని, ఆతర్వాత మండల, జిల్లా స్థాయిలో 24 మందిని, రాష్ట్ర స్థాయిలో 42 మందిని రైతులను ఆర్‌ఎస్‌ఎస్‌లో సభ్యులుగా నియమిస్తారు. ఈ పదవుల నియామక బాధ్యతల పర్యవేక్షణ ఉమ్మడి జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా జగదీశ్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. మూడు జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు ఇందులో ముఖ్యపాత్ర పోషిస్తారు.

పదవులతో పల్లెల్లో సందడి..


గ్రామస్థాయిలో ఇప్పటివరకు దేవాలయాలు, మార్కెట్ కమిటీల డైరెక్టర్లు వంటి పదవులే గ్రామ నామినేటెడ్ పదవులు. ఈ కమిటీల్లో గ్రామ, మండలస్థాయిలో ఒకటో, రెండో పదవులు వచ్చేవి. ఇప్పుడు ఆర్‌ఎస్‌ఎస్‌ల ఏర్పాటుతో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని ఒక్కో గ్రామంలో ఇద్దరు లేదా ముగ్గురుకు పైగా రైతులను సభ్యులుగా ఎన్నుకుంటారు. పంచాయతీ మొత్తంగా 15మందిని గ్రామస్థాయి సమితిలో తీసుకుంటారు. ఇవన్నీ నామినేటెడ్ అని ప్రభుత్వం ప్రకటించడంతో ఇక గ్రామాల్లో సందడి నెలకొంది. ఈ పోస్టులను దక్కించుకునేందుకు ఆయా గ్రామాల్లో బడా రైతులు, పలుకుబడి ఉన్నవారు అప్పుడే ప్రయత్నాలు చేస్తున్నారు. అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు తమకు బాగా పరిచయమని, తమకు పదవి రావడం ఖాయమంటూ గ్రామస్థాయిలో ఎవరికివారు చర్చించుకుంటున్నారు. ప్రధానంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీలు ఈపదవుల నియమకాల్లో తమదే పైచేయిగా ఉండాలని పావులు కదుపుతున్నారు. స్థానిక ఎమ్మెల్యేలకు అందించేందుకు.. తమ గ్రామంలో తమతో మంచిగా ఉండే రైతుల జాబితాను సర్పంచ్‌లు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ పదవుల ప్రకటనతో మొత్తంగా పల్లెల్లో రాజకీయ సందడి షురూ అవుతోంది.

మండల, జిల్లాస్థాయిలోనూ కీలకం..

మండల, జిల్లాస్థాయిలో నామినేటెడ్ చేసే విషయంలో.. పంటల సాగు చేసే వారిలో, విద్యావంతులైన రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వం రైతుల కోసం అమలు చేసే పథకాలు, ఇతరత్రా అంశాలపై గ్రామస్థాయి ఆర్‌ఎస్‌ఎస్‌లకు వివరించేందుకు మండల, జిల్లా స్థాయిలో విద్యావంతులైన రైతులైతే బాగుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పదవుల నియామకాలపై విధివిధానాలు, ఇతర అంశాలపై ఈ వారంలో వ్యవసాయశాఖ అధికారులు రైతులకు గ్రామ, మండల స్థాయిలో ప్రాథమికంగా అవగాహన కల్పించనున్నారు. రాష్ట్ర స్థాయి ఆర్‌ఎస్‌ఎస్‌లో జిల్లానుంచి కూడా కొంతమంది రైతులుండనున్నారు. ఉమ్మడి జిల్లాలోని కొంతమంది విద్యావంతులైన ఆదర్శ రైతులను ఇందులో నియమించే అవకాశం ఉంది.



ఉమ్మడి జిల్లాలో మండలాలు గ్రామ పంచాయతీల వివరాలు



ఉమ్మడి జిల్లాలో రైతుల వివరాలు



ఈ ఫొటో చూడండి.. పిలాయిపల్లి కాల్వకు ఆదివారం గండిపడడంతో రైతు నర్సింహకు చెందిన 8 ఎకరాల పత్తిచేలోకి నీరు వచ్చి మునిగిపోయింది. ఇసుక మేటలు వేశాయి. దీంతో లక్షల రూపాయల నష్టం వచ్చిందంటూ రోజంతా అక్కడే ఉండిపోయాడు. ఇసుక మేటలు వేసిన పొలాని చూసుకుంటూ బావురుమన్నాడు.

- పంట నష్టంతో ఆగిన గుండె
- ఆదివారం పిలాయిపల్లి కాల్వకు గండి
- 8 ఎకరాల పత్తిచేలలో ఇసుక మేట
- తీవ్ర మనస్తాపానికి గురైన రైతు
- సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి



అదే రైతు 24 గంటలు గడవక ముందే ప్రాణాలు వదిలాడు. ఒకే ఒక్క కారణం..పంటనష్టం. కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పొలం కళ్లెదుటే నాశనమైంది. మాయదారి గండి ఆ ఇంటి దీపాన్ని ఆర్పివేసింది. నిన్నటిదాకా మాట్లాడిన భర్త ఇక లేడన్న నిజాన్ని జీర్ణించుకోలేక భార్య గుండెలవిసేలా రోదించింది.

రైతు జీవితానికి గండి!

చిట్యాల (నకిరేకల్) :

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం సుంకేనేపల్లి గ్రామానికి చెందిన ఆవుల నర్సింహకు (56) పిల్లాయిపల్లి కాల్వ పక్కన 12 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో సుమారు ఆరున్నర లక్షల పెట్టుబడితో పత్తి పంటను సాగు చేస్తున్నాడు. ఆదివారం పిల్లాయిపల్లి కాల్వ ఐదవ రీచ్‌కు కిందివైపున గండి పడింది. నర్సింహకు చెందిన 8 ఎకరాలలోని పత్తి చేలలోకి నీరు, ఇసుక మేటలు వేశాయి. దీంతో పంట నష్టం వాటిల్లిందనే బాధలో నర్సింహ ఆ రోజంతా తన పత్తి చేలల్లోని ఉండిపోయాడు. తనకు తీవ్ర పంట నష్టం వాటిల్లిందని పలువురు గ్రామస్తులతో, ఆ గ్రామ సర్పంచ్ అయిలయ్యతో చెప్పుకుని బాధపడ్డాడు. కాగా సోమవారం ఉదయం ఎనిమిది గంటల సమయంతో నర్సింహకు గుండెపోటు వచ్చి ఇంటోనే కూలబడిపోయాడు. గుర్తించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించే లోపు మృతిచెందాడు. కాగా మృతుడికి భార్యతోపాటు ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఎమ్మెల్యే పరామర్శ..

నర్సింహ మృతదేహాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని హామీనిచ్చారు. ఆయన కుమారుడిని ఓదార్చి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఆయన వెంట తహసీల్దార్ సీహెచ్.విశాలాక్షి, జెడ్పీటీసీ సభ్యుడు శేపూరి రవీందర్, గ్రామ సర్పంచ్ ఆవుల అయిలయ్య, బట్టు అయిలేష్, బాతరాజు రవీందర్ ఉన్నారు.

రైలు ఢీకొని యువకుడి మృతి

భువనగిరిఅర్బన్ : రైలు ఢీకొని యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన సోమవారం రాత్రి భువనగిరి శివారులో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని అర్బన్‌కాలనీకి చెందిన భాస్కర్(23) హుస్నేనాబాద్ కాలనీ శివారుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో భువనగిరి–పగిడిపల్లి రైల్వేపట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడని రైల్వే ఎస్‌ఐ చిలువేరు ఎల్లయ్య తెలిపారు.

రైస్‌మిల్లు యజమాని ఇంట్లో తనిఖీలు

తిరుమలగిరి : మండల కేంద్రంలోని సంతోష్ రైస్ మిల్లు యజమాని ఇమ్మడి సోమనర్సయ్య ఇంట్లో వరంగల్ జిల్లా పోలీసులు, విజిలెన్స్ ఏసీబీ అధికారులు సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్‌మిల్లు, ఇంట్లోని వస్తువులు, రికార్డులను పరిశీలించారు. సోమవారం ఉదయమే సోమనర్సయ్య ఇంటికి పెద్ద ఎత్తున పోలీస్ వాహనాలు రావడంతో స్థానికులు ఆందోళన చెందారు. రైస్‌మిల్లు యజమాని అందుబాటులో లేకపోవడంతో మధ్యాహ్నం వరకు తనిఖీలు నిర్వహించి రికార్డులను తీసుకొని వెళ్లారు. సోమనర్సయ్య గతంలో పీడీఎస్ బియ్యంతో వ్యాపారం చేస్తూ.. పలుసార్లు పట్టుబడ్డాడు. ఈ విషయమై అధికారులను వివరణ కోరగా.. పూర్తి సమాచారం సేకరించాల్సి ఉందని తెలిపారు. తనిఖీలు నిర్వహించిన వారిలో డీఎస్పీలు శోభన్‌కుమార్, మురళీధర్, సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్‌ఐ మహేష్ పాల్గొన్నారు.



తనిఖీకి వచ్చిన వరంగల్ పోలీసులు

హామీలన్నీ అమలు చేసిన ప్రభుత్వం

- అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నా..
- గొర్రెల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల

సూర్యాపేటరూరల్ : తెలంగాణ ప్రభుత్వం మూడేళ్ల పాలనలోనే ప్రజలకు ఇచ్చిన హామీలు చేసిందని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖామాత్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా మండలంలోని టేకుమట్ల గ్రామంలో 64 మంది లబ్ధిదారులకు ఆయన గొర్రెలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటి వరకు రూ.1250 కోట్లు ఖర్చు చేశామన్నారు. టేకుమట్ల గ్రామ అభివృద్ధికి ఇప్పటి వరకు ప్రభుత్వం రూ.10 కోట్ల 73 లక్షలు కేటాయించామన్నారు. 60 సంవత్సరాల నుంచి మోసిన జెండాలకు ప్రజలకు ఏం ఇచ్చాయని.. గ్రామానికి రెండు, మూడు గోరీలు తప్ప అని విమర్శించారు. ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేస్తే గత ఎమ్మెల్యే కేవలం రూ.16 లక్షలు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. 60 సంవత్సరాల పాటు ఆ జెండాలు మోసిన వారు ఇప్పటికైనా వదిలిపెట్టి అభివృద్ధి చేస్తున్న టీఆర్ఎస్‌లోకి రావాలని పిలుపునిచ్చారు. మూడేళ్ల పాలనలో ఇంత అభివృద్ధి చేసిన తాము.. మరో రెండు సంవత్సరాల్లో గ్రామాల్లో అన్ని వసతులు కల్పిస్తామని అన్నారు. అనంతరం సర్పంచ్ కోల సైదమ్మ, మాజీ సర్పంచ్ ఉప్పు శ్రీనువాస్, పిండిగ నాగేందర్‌తో పాటు పలువురు మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. అంతకు ముందు టేకుమట్ల గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో రూ.10 లక్షలతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ వట్టె జానయ్యయాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నర్సయ్యయాదవ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోదుగు నాగిరెడ్డి, ముదిరెడ్డి అశోక్‌రెడ్డి, బడుగు లింగయ్యయాదవ్, ముదిరెడ్డి లింగారెడ్డి, యాదగిరి, వెంకటస్వామి, కక్కిరేణి నాగయ్యగౌడ్, వెంకటరెడ్డి, ఎంవీఎల్, కుసుమ సిదారెడ్డి, రాంబాబు, రుక్మారావు, రమణారెడ్డి, శ్రీనువాస్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పులబాధతో రైతు ఆత్మహత్య



యాదయ్య మృతదేహం

మర్రిగూడ (మునుగోడు) : అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాంపల్లి మండలంలోని మహ్మదాపురంలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన వాసిక యాదయ్య (35) తన రెండెకరాల భూమితో పాటు మరో నాలుగెకరాలు కౌలుకు తీసుకొని పత్తి పంటను సాగు చేశాడు. గతేడాది పంట దిగుబడి రాకపోవడంతో రూ.4లక్షల మేరకు అప్పులయ్యాయి. అప్పు తీర్చాలని నిత్యం అడుగుతుండడంతో మనస్తాపానికి గురై ఆదివారం అర్ధరాత్రి పురుగు మందు తాగాడు. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వైద్యం కోసం దేవరకొండకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెం దాడు. మృతదేహానికి దేవరకొండ ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ యాలాద్రి తెలిపారు. యాదయ్యకు భార్య, కూతురు, ఇద్దరు కుమారులున్నారు.

క్రైం

పోలేపల్లి ఘటనలో మరొకరి మృతి



మృతుడు ఇక్యా

చందంపేట (దేవరకొండ) : మండలంలోని పోలేపల్లి గ్రామ సమీపంలోని బర్లదొడ్డి వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో మరో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్‌ఐ సతీష్‌కుమార్ తెలిపారు. పోల్యానాయక్‌తండాకు చెందిన ఇస్లావత్ ఇక్యా (58) హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా ఈ ప్రమాద ఘటనలో మరో ముగ్గురు బాలి, బాణ, హచ్చా పరిస్థితి విషమంగా ఉన్నట్లు వారి బంధువులు పేర్కొంటున్నారు. పొట్టకూటి కోసం కూలికి వెళ్తూ గ్రామానికి చెందిన 8 మందికి గాయాలు కావడంతో పాటు ఇద్దరు మృతి చెందడంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

హత్యకేసులో జీవితఖైదు

నల్లగొండ లీగల్ : వ్యక్తిని హత్యచేసిన కేసులో నేరం రుజువైనందున మర్రిగూడెం మండలం అంతంపేటకు చెందిన గొడ్డెటి రాములుకు జీవితఖైదు విధిస్తూ నల్లగొండలో ఎస్సీ, ఎస్టీలపై జరిగే నేరాల విచారణ న్యాయమూర్తి సిపి.విందేశ్వరి సోమవారం తీర్పునిచ్చిచ్చారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. అంతంపేటకు చెందిన కట్టెల యాదయ్యకు గొడ్డెటి రాములు భార్యతో వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో 2013 అక్టోబర్ 30న రాములు యాదయ్యను కులం పేరుతో దూషిస్తూ గొడ్డలితో యాదయ్య మెడపై, తల వెనుకభాగంపై, చేతులపై విచక్షణా రహితంగా నరకడంతో యాదయ్య అక్కడకక్కడే మరణించాడు. యాదయ్య భార్య సుమ ఫిర్యాదు మేరకు మర్రిగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి మర్రిగూడ ఎస్‌ఐ శంకర్‌రెడ్డి, ఎస్‌డీపీఓ కె.మనోహర్ ఈ కేసును విచారణ జరిపారు. వాద ప్రతివాదనలు విన్న.. న్యాయమూర్తి పిలుపునిస్తూ హత్యచేసినందుకు గాను జీవితఖైదుతో పాటు వెయ్యి రూపాయల జరిమానా, కులం పేరుతో దూషించినందుకు గాను జీవితఖైదు, వెయ్యి రూపాయల జరిమానా విధించింది. రెండు శిక్షలు ఏకకాలంలో అమలవుతాయని తీర్పులో వెల్లడించారు.

నేరం - శిక్ష

చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు

మిర్యాలగూడ టౌన్ : చెల్లని చెక్కు కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్షతో పాటు నష్టపరిహారం కింద బాధితుడికి డబ్బులను చెల్లించాలని స్పెషల్ మెజిస్ట్రేట్ లక్ష్మీనారాయణ సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడకు చెందిన ఎం.సైదిరెడ్డి వద్ద 2013లో ఎం.రాఘవారెడ్డి అప్పుగా రూ.8 లక్షలు తీసుకుని ప్రాంసరీ నోటును రాసి ఇచ్చాడు. తరుచూ బాధితుడు రాఘవారెడ్డిని డబ్బులు అడుతుండటంతో 2015లో రూ.11లక్షలకు చెక్కు ఇచ్చాడు. బాధితుడు ఆ చెక్కును పట్టణంలోని ఓ బ్యాంకులో వేయగా డబ్బులు లేవని చెక్కు వాపస్ రావడంతో న్యాయవాది ద్వారా కోర్టును ఆశ్రయించాడు. దీంతో నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఏడాది జైలు శిక్షతో పాటు రూ.11లక్షలు చెల్లించాలని, డబ్బులు చెల్లించకుంటే మరో మూడు నెలలు జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుందని న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురికి..

మిర్యాలగూడ సర్కిల్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పోలీసులు 20 మందిని కోర్టులో హాజరుపర్చగా 16 మందికి జరిమాన విధించగా నలుగురికి జైలు శిక్షను విధిస్తూ జూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ పావని తీర్పు చెప్పారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

నల్లగొండ/గుంటూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
30.8°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

సాక్షి TV (SAKSHI TV)

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్


ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

W

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన




యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు** : ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



జీవాలకు మూతివాపు వ్యాధి..
చికిత్స, నివారణ మార్గాలు

సాధారణంగా వర్షాకాలంలో గొర్రెలకు (జీవాలు) వచ్చే వ్యాధులలో మూతివాపు వ్యాధి ప్రమాదకరమైంది. వైరస్ ప్రభావంతో వచ్చే ఈవ్యాధిని జీవాల పెంపకందారులు నీలి నాలుక వ్యాధిగా అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధి నివారణ, చికిత్స పద్ధతులపై మండల పశువైద్యాధికారి డాక్టర్ కొండేటి వీరారెడ్డి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే..



మూతివాపు వ్యాధి సోకిన గొర్రె



డాక్టర్ వీరారెడ్డి, పశువైద్యాధికారి

హుజూర్‌నగర్ రూరల్ :

జీవాలకు మూతి వాపు వ్యాధి ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎక్కువగా సోకుతుంది. ఈనెలల్లో వాతావరణంలో వచ్చే మార్పులు ఒక కారణం కాగా గాలిలో తేమ, ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసం మరో కారణం. అంతేకాకుండా ఈకాలంలోనే దోమలు అభివృద్ధి చెందడం కూడా వ్యాధి వ్యాప్తికి మరో కారణం. ఎక్కువగా ఏడాది వయస్సు ఉన్న గొర్రెలలోనే కనిపిస్తుంది. వ్యాధి సోకిన గొర్రెలలో పది శాతం గొర్రెలు మరణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దోమలు, పిడుదుల కాటు ద్వారా ఆర్బీ వైరస్ గొర్రెలలోకి సోకుతుంది. ఈవైరస్ సోకిన గొర్రెలకు జ్వరం (105 నుంచి 107 ఫారన్‌హీట్) వస్తుంది. దీంతో పాటు గొర్రెలలకు మూతి, పెదవులు, చిగుళ్లు నాలుక, ముఖం వాచి ఎర్రటి పుండ్లు ఏర్పడుతాయి. నోటి నుంచి నురగ, ముక్కు నుంచి ఎర్రటి చీము వస్తుంది. దీంతో గొర్రెలు మేత మేయడానికి కష్టంగా ఉంటుంది. ఒక్కోసారి మేత కూడా మేయలేవు. ఈ వ్యాధి కారక వైరస్ ఊపిరితిత్తులకు కూడా సోకడంతో గొర్రెలకు శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. అంతేకాకుండా గొర్రెల కాలి గిట్టల పైభాగం ఎర్రగా మారి చీము పట్టి నడవలేక పోతాయి. గొర్రెలు మేత కూడా మేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. కాగా ఈవ్యాధి సోకిన చూడి గొర్రెలకు ఎక్కువగా గర్భస్రావం కూడా అవుతుంది. అన్ని రకాలుగా గొర్రెలను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా ప్రాణాలను సైతం హరించే ఈవ్యాధి నివారణ, చికిత్స పద్ధతులు జీవాల పోషకులు తెలుసుకుని వాటిని ఆచరించాలి. మంచి ఫలితాలు పొందాలి.



నివారణ చర్యలు..

దోమకాటు, పిడుదుల ద్వారా వ్యాధి వ్యాపిస్తున్నందున వల్ల సాయంత్రం వేళల్లో ఎక్కువగా ఉండే దోమల నివారణకు వేపాకు, యాకలిప్టస్, కలబంద ఆకు, పిడకలను కాల్చి పొగ వేసి దోమల్ని నివారించాలి. దోమ తెరలు వాడాలి.

టీకాలు వేసే విధానం..

వ్యాధి 23 (రకాలు) శిరోటైపుల వల్ల వస్తుంది. టీకా కేవలం 1, 2, 10, 16, 23, (5రకాలు) శిరోటైపుల నుంచి రక్షణ ఇస్తుంది. టీకాను గొర్రెలకు 3 నెలల వయస్సుకు మొదటి దఫా, 4నెలల వయస్సుకు రెండో (బూస్టర్) దఫా వేయాలి. ప్రతి సంవత్సరం టీకా వేయించాలి.

చికిత్స పద్ధతులు..

- వ్యాధి సోకిన గొర్రెలకు యాంటిబయాటిక్స్ ఇంజక్షన్లు 3 నుంచి 5 రోజుల పాటు ఇవ్వాలి.
- నొప్పులకు, జ్వరం తగ్గించుకోవడానికి ఉదయం సాయంత్రం ఇంజక్షన్లు వేయాలి.
- నోటి పుండ్లు పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో కడిగి బోరోగ్లిజరిన్ పూయాలి.
- కాలి గిట్టల పుండ్లకు జింక్ ఆయింట్‌మెంట్ పూయాలి.
- జీవాలు ఎక్కువగా నీరసంతో బాధపడి చనిపోయే ప్రమాదం ఉన్నందున జొన్న జావ, బెల్లం, ఉప్పు కలిపిన ద్రావణాన్ని జీవాలకు తాగించాలి.
- సత్వర శక్తి కోసం గ్లూకోజ్ సులైన్ బాటిల్ పెట్టించాలి. (డీఎన్ఎస్) జంక్షన్ వైలట్ ద్రావణాన్ని నాలుకకు పూయడం ద్వారా ఈవైరస్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చు.



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
రూ.133	రూ.156

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు





ఆత్మకూర్(ఎస్) : మండలంలోని కందగట్ల గ్రామంలో గల హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ఎదుట వర్షంనీరు నిలిచి చిన్న పాటి కుంటను తలపిస్తోంది. ఇక్కడి నుంచి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి వెంటనే మొరం పోయించి నీళ్ల నిలవకుండా చూడాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99128 59928

ఎక్కడి చెత్త అక్కడే..

- తొలగించడంలో జాప్యం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది
- కంపుకొడుతున్న పలు వార్డులు
- ఇబ్బందుల్లో వివిధ కాలనీల వాసులు

తాళ్లగడ్డ :

సూర్యాపేట పట్టణంలోని పలు వార్డుల పరిధిలో గల శివారు కాలనీల్లో ని కాల్వల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో ఆయా కాలనీలు కంపు కొడుతున్నాయి. అయితే చెత్తను తొలగించడంలో మున్సిపల్ సిబ్బంది జాప్యం చేస్తుండడంతో ఈ దుస్థితి నెలకొందని కాలనీల వాసులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా శివారు కాలనీల్లోకి ట్రాక్టర్లు, ఆటోలు సమయానికి వెళ్లకపోవడంతో రోడ్లపైనే చెత్తాచెదారం పేరుకుపోతోంది. రోడ్లపై నుంచి నడిచి వెళ్లే పాదాచారులు సైతం ముక్కుమూసుకుని ప్రయాణం చేస్తున్నారు.



29వ వార్డులోని ఓ కాల్వలో పేరుకుపోయిన చెత్త

చెత్తమయంగా శివారు కాలనీలు

పట్టణంలోని 29, 34 వార్డులోని పలు కాలనీలతో పాటు శివారున ఉన్న కొత్త కాలనీలు చెత్తమయంగా మారుతున్నాయి. మున్సిపల్ వాహనాల్లో కార్మికులు వెళ్లి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుల్లోకి తరలిస్తుంటారు. అయితే ఇటీవల కాలంలో పట్టణంలోని అన్ని వార్డుల్లో చెత్తను తొలగిస్తున్నప్పటికీ శివారు కాలనీల్లో చెత్తను ఆలస్యంగా రెండుమూడు రోజుల తర్వాత తొలగించడంతో కాలనీలు కంపుకొడుతున్నాయి. అయితే కొన్ని శివారు కాలనీలకు సరైన రోడ్లు కాదు కదా.. దారులు కూడా లేకపోవడంతో చెత్త సేకరణ వాహనాలు వెళ్లలేని దుస్థితి నెలకొంది. దీంతో కాలనీలు దుర్గంధమయంగా మారాయి. దీంతో తాము అంటురోగాల బారిన పడతామేమోనని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి శివారు కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించాలని వేడుకుంటున్నారు.

కంపు భరించ లేక పోతున్నాం

కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం లేదు. దీంతో కాలనీలో దుర్గంధం వెదజల్లుతోంది. పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విషయాన్ని తెలియజేశాం. ప్రతి రోజూ మున్సిపల్ వాహనాలను పంపించి చెత్త సమస్య తలెత్తకుండా చూడాలి.
– విజయలక్ష్మి, ఎన్టీఆర్ కాలనీవాసి

న్యూస్ బాక్స్

ఆర్థికసాయం చేయడం హర్షణీయం



శ్మశాన వాటికను పరిశీలిస్తున్న సంఘం సభ్యులు

చివ్వెంల : మండలంలోని కుడకుడ గ్రామంలోని మున్నూర్ల కాపు శ్మశాన వాటిక అభివృద్ధి కోసం సూర్యాపేటకు చెందిన ఓ ఎన్ఆర్ఐ రూ.10 లక్షల ఆర్థికసాయం చేయడం హర్షణీయమని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట కిశోర్ అన్నారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో శ్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. గ్రామంలోని మున్నూరు కాపు శ్మశాన వాటికలో కనీస వసతి సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతుంటే సదరు ఎన్ఆర్ఐ స్పందించి ఆర్థికసాయం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొణతం అప్పిరెడ్డి, మాదం శెట్టి సత్యనారాయణ. వీరన్న, నాగేశ్వర్‌రావు, సత్య నారాయణ, గట్టు అశోక్, ఉపేందర్, వెంకన్న పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి



నిరసన తెలుపుతున్న కస్తూరిబా బోధనేతర సిబ్బంది

పెన్‌పహాడ్ : తమను రెగ్యులరైజ్ చేసి, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం పెన్‌పహాడ్‌లోని కేజీబీవీ పాఠశాలలో కాంట్రాక్ట్ బోధనేతర సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాల కాంట్రాక్ట్ సిబ్బంది యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్వాది అమృత మాట్లాడుతూ కేజీబీవీ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. ప్రతి స్కూల్స్‌లో సెకండ్ ఏఎన్ఎంను నియమించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమాదేవి, లక్ష్మమ్మ, రజియా, లతీఫ్‌బీ, లక్ష్మి పాల్గొన్నారు.

పంచాయతీ ఈఈని సస్పెండ్ చేయాలి

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

సూర్యాపేటటౌన్ : ఏఈఈ శ్రీకాంత్ ఆత్మహత్యకు కారణమైన ఈఈ రఘువీరారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ పంచాయతీ రాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పంచాయతీరాజ్ కార్యాలయం ఎదుట పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఉద్యోగులు ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఈఈ రఘువీరారెడ్డి వేధింపుల కారణంగానే పంచాయతీరాజ్ ఏఈఈ శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నారని, సూసైడ్‌నోట్ కూడా రాశారని చెప్పారు. శ్రీకాంత్ కుటుంబానికి రూ.50లక్షల పరిహారం, ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎం.పాండునాయక్, డీఈలు కె.ప్రభు, ప్రభాకర్, ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న పంచాయతీరాజ్ ఉద్యోగులు

'విద్యారంగ సమస్యలపై పోరాడుతాం'

దురాజ్‌పల్లి : విద్యారంగ సమస్యలపై నిరంతరం సమరశీల పోరాటాలు చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిరపంగి నాగరాజు అన్నారు. ఆ సంఘం 72వ వార్షికోత్సవాన్ని సోమవారం సూర్యాపేటలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఉద్యమాల్లో విద్యార్థులు కూడా తమ వంతుగా పాల్గొనాలన్నారు. ముందుగా సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు రవి, నాయకులు వేణు, శ్రీను, సతీష్, కృష్ణ, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి


ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఏఎస్. నారాయణ

సంస్థాన్ నారాయణపురం (మునుగోడు) : మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ ఏఎస్.నారాయణ కోరారు. స్వామిరామానంద తీర్థ గ్రామీణ సంస్థ సౌజన్యంతో సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రంలో ఉచిత శిక్షణ పొందిన 150 మంది మహిళలకు సోమవారం ఆయన ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నిరుపేద రైతు కుటుంబానికి చెందిన వ్యక్తినని, తన తల్లి కష్టపడి పనిచేస్తూ పట్టుదలతో నన్ను చదివించడంతో ఉన్నత స్థాయికి రాగలిగానని తెలిపారు. తాను వైద్య రంగంలో అత్యున్నతమైన డాక్టర్ బీసీ రామ్ పురస్కారం, పద్మశ్రీ పురస్కారాలను సాధించడం వెనుక నిరంతర శ్రమ, క్రమశిక్షణ, అంకితభావం ఉన్నాయన్నారు. తోటివారికి, ఆకలితో, ఆపదలో ఉన్న వారికి సహాయం చేస్తే దేవుడికి చేసినట్టేనన్నారు. ఫ్లోరోసిస్ సమస్య తీవ్రంగా ఉన్న గ్రామాల్లో డీఫ్లోరినేషన్ ఫిల్టర్లు ఇచ్చామని, వాననీటి ట్యాంకుల నిర్మాణం, వ్యాధిగ్రస్తులను ఆరోగ్యవంతులను చేయడానికి వైద్య చికిత్స చేయించామన్నారు. ఫ్లోరిన్ సమస్య గల గ్రామాలను ఎంపిక చేసుకొని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ సహకారంతో కుట్టు, అల్లికలు, కంప్యూటర్ కోర్సుల్లో మహిళలకు, నిరుద్యోగ యువజనులకు శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌టీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ఎన్.కిషోర్‌రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ సాయిలక్ష్మి, ఎంపీపీ వాంకు డోతు బుజ్జి, ఎంపీడీఓ సరస్వతి, తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్, వకేపీ ఏపీఎం యాదయ్య, సర్పంచ్ అంజమ్మ, ఎంపీటీసీ వడ్డెపల్లి గోపమ్మ, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ, ఫ్యాకల్టీ పద్మావతి, చిలువేరు హరిప్రసాద్, తదితరులున్నారు.

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో

టైలరింగ్ కోర్సుల్లో శిక్షణ

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ నుంచి టైలరింగ్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు వెల్లడించారు.

శిక్షణలో నేర్పించే అంశాలు..

బేసిక్స్‌లో..
మెథడ్స్ ఆఫ్ కటింగ్, మెథడ్స్ ఆఫ్ స్టిచింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, శారీ పెటికోట్స్.

బ్లౌజెస్‌లో..
రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వారో నెక్, హైనెక్, బ్యాక్‌ఓపెన్, కాలర్‌నెక్, ప్యాచ్‌వర్క్, బోట్‌నెక్, ప్రిన్సెస్‌కట్ బ్లౌజెస్.

డ్రెస్సెస్‌లో..
స్మాల్ అంబ్రెల్లా టాప్, ఫిష్ అంబ్రెల్లా టాప్, సెమీ గౌన్, సెమీ అండ్ ఫుల్ పాటియాలా.

శిక్షణ తేదీలు
30.8.17 నుంచి 27.9.17 వరకు.. (25 రోజులు)
ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

రిజిస్ట్రేషన్ తేదీలు
24.8.17 నుంచి 29.8.17 వరకు.
ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు..

ఫీజు : 2,000

రిజిస్ట్రేషన్లు, శిక్షణ స్థలం : అనూ బ్యూటీపార్లర్, రవీంద్రనగర్, వినాయక టెంపుల్ దగ్గర, నల్లగొండ.

వివరాలకు : సెల్ : 7730881499 నంబర్‌ను సంప్రదించగలరు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సామేల్


మాట్లాడుతున్న మందుల సామేల్

భువనగిరి : తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో ప్రతిపక్షాలు భాగస్వామ్యం కావాలని రాష్ట్రగిడ్డంగులసంస్థ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. సోమవారం స్థానిక రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు ప్రతి పనిని విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా కొన్ని ప్రాంతాలు ప్రయోజనాలు పొందాలంటే కొన్ని ప్రాంతాలకు నష్టం జరగక తప్పదన్నారు. రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం కేసీఆర్ 24గంటల విద్యుత్ సరఫరా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. గిడ్డంగుల్లో కిందిస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి రూ.5వేల నుంచి రూ.8వేల వరకు వేతనాలు పెంచామన్నారు. త్వరలో రాష్ట్రంలో 38వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను నల్లగొండ, పాల్వంచ, జగిత్యాలలో నిర్మించబోతున్నామన్నారు. అంతకుముందు పట్టణంలోని స్థానిక గంజ్‌లో ఉన్న గోదాంలను పరిశీలించి మొక్కలు నాటారు. ఈ సమావేశంలో నాయకులు గోమారి సుధాకర్‌రెడ్డి, పంతులునాయక్, పరమేశ్వర్‌రెడ్డి, నర్సిరెడ్డి, పుట్ట వీరేష్, మహేందర్‌రెడ్డి, లయీఖ్‌అహ్మద్, జనగాం పాండు, నాగభూషణం, నర్సింగరావులు ఉన్నారు.

తిరునగరికి మాతృభాషా పురస్కారం

నేడు అందజేయనున్న ఏపీ సీఎం


డాక్టర్ తిరునగరి

సాక్షి, యాదాద్రి : ప్రముఖ కవి డాక్టర్ తిరునగరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఇచ్చే మాతృభాషా దినోత్సవ పురస్కారానికి ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖ కార్యదర్శి విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం సాయంత్రం 6గంటలకు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఈఅవార్డును తిరునగరికి అందజేయనున్నారు. అవార్డుతోపాటు రూ.25వేల నగదు, ప్రశంసపత్రంతో సత్కరిస్తారు. ఆలేరుకు చెందిన డాక్టర్ తిరునగరి ఇప్పటి వరకు 30వరకు గ్రంథాలు రచించారు. వందలాది పురస్కారాలు అందుకున్నారు. ఆయన సాహిత్యంపై పలు విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరుగుతున్నాయి. ఇప్పటికే రెండు పీహెచ్‌డీలు పూర్తయ్యాయి. అలాగే ఒక ఎంఫిల్ పరిశోధనలో ఉంది. జాతీయ సదస్సుల్లో ఆయన ప్రసంగించారు. ఆబాలగోపాలాన్ని అలరించే ఆయన కవితా నైపుణ్యం, ప్రసంగాలు భాషాభిమానులందరికి సుపరిచితం. గత నెల 24న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకృష్ణదేవరాయ భాషా నిలయంలో మహాకవి దాశరథి పురస్కారాన్ని అందజేసింది. తనకు అవార్డు రావడం పట్ల డాక్టర్ తిరునగరి హర్షం వ్యక్తం చేశారు.

రేపటినుంచి జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

నల్లగొండ : జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. ఐదు, ఆరు స్థాయి సంఘ సమావేశాలు ఈనెల 30న ఉదయం 10.30 గంటలకు జెడ్పీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సీఈఓ హనుమానాయక్ తెలిపారు. ఒకటి, ఏడో స్థాయి సంఘ సమావేశాలు 31న ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

నల్లగొండ టూటౌన్ : ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగికి పెన్షన్ భిక్ష కాదని, ప్రతి ఉద్యోగి హక్కుగా ప్రభుత్వం భావించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అద్దంకి దేవదాసు, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చీరాంనాయక్, జిల్లా అధ్యక్షుడు మేడె రామకృష్ణ, పి. సైదులు, దుర్గయ్య, శ్రీనివాస్, మధు, అద్దంకి యాదగిరి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ప్రణాళిక ముఖ్యం

- టీఎస్‌పీఎస్‌సీ సభ్యుడు వివేక్
- వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి : ఎస్పీ
- ఎస్వీ డిగ్రీ కళాశాలలో విజ్ఞాన సదస్సు


మాట్లాడుతున్న టీఎస్‌పీఎస్‌సీ సభ్యుడు వివేక్


హాజరైన యువతీయువకులు, కళాశాల సిబ్బంది, అధికారులు

సూర్యాపేటటౌన్ : లక్ష్యాన్ని చేరుకోవాలంటే ముందస్తు ప్రణాళికతో చదడం చాలా ముఖ్యమని, అప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతామని టీఎస్‌పీఎస్‌సీ సభ్యుడు టి.వివేక్ అన్నారు. సూర్యాపేట ప్రజామిత్ర పోలీసు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో యువత కోసం నిర్వహించిన విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యాసం రాయడంపై పట్టు సాధించాలన్నారు. చదివేటప్పుడు ఎక్కువ రాయడం చేస్తుండాలని, ఇది రివిజన్‌కు చాలా ఉపయోగపడుతుందన్నారు. గ్రూప్–1కు ప్రిపేర్ అయ్యేటప్పుడు రైటింగ్‌పై కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రామాణికమైన పుస్తకాల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. ఇప్పటి వరకు సక్సెస్ అయిన వాళ్ల అందరూ ఒక వ్యూహం, ముందస్తు ప్రణాళిక, కచ్చితమైన సమయం, పుస్తకాల ఎంపికతోనే సాధ్యమైందన్నారు. ఎస్పీ పరిమళహనూతన్ మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ, ఉపాధి, పారిశ్రామిక కల్పన, వ్యాపార రంగాల్లో ప్రస్తుత ప్రభుత్వాలు యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. నాలెడ్జ్ అనేది ప్రతి ఒక్కరిలో ఉంటుందని, అది మనం కష్టపడే విధానాన్ని బట్టి ప్రతిఫలం తెస్తుందన్నారు. నేర్చుకున్నది ఎప్పటికి వృథా కాదన్నారు. ఎంత అధునాతన పరిజ్ఞానం కలిగిన యంత్రమైన, సాధనమైన మానవ మేధస్సు ఆజ్ఞాపన మేరకే పని చేస్తోందన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీతమ్మ, సత్తార్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు ఆర్థిక లేమి అవరోధం కాదు

- సివిల్స్ విజేత బాలలత


మాట్లాడుతున్న మల్లవరపు బాలలత

హుజూర్‌నగర్ : లక్ష్య సాధనకు ఆర్థిక లేమి అవరోధం కాదని విద్యార్థులు ఉన్న తాశయాలతో విద్యను కొనసాగించాలని సివిల్స్ విజేత మల్లవరపు బాలలత అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన విద్యార్థుల ప్రోత్సాహక సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు ప్రాథమిక విద్య ముగుస్తుండగానే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధనకు కష్టపడి చదవాలన్నారు. ప్రపంచంలో సాధించలేనిదంటూ ఏమీ లేదని తాను 2004లో సివిల్స్ పరీక్ష రాసి 399వ ర్యాంక్ ద్వారా ఐఆర్ఎస్ సాధించానన్నారు. తిరిగి 10 సంవత్సరాల విరామం తర్వాత సివిల్స్ పరీక్షరాసి 167వ ర్యాంక్ సాధించి ఈ ఏడాది ఐఏఎస్‌కు ఎంపికయ్యానని తెలిపారు. అయితే తనకు ఉద్యోగం ముఖ్యం కాదని, తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి నేటి తరం విద్యార్థులను ప్రోత్సహిస్తానన్నారు. ఇందుకోసం వివిధ పట్టణాలు, నగరాల్లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ చైర్మన్ అల్లం ప్రభాకర్‌రెడ్డి, రాయినిగూడెం పీఏసీఎస్ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్, ఎస్ఐ అజయ్‌గౌడ్, ఆలాప్ స్కూల్ కరస్పాండెంట్ నంద్యాల ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగరపంచాయతీ చైర్మన్ వెంకయ్య రాజీనామా

- ఒప్పందం మేరకు రాజీనామా పత్రం సమర్పణ
- పట్టణాభివృద్ధికి సహకరిస్తానని వెల్లడి


రాజీనామా పత్రం అందజేస్తున్న వెంకయ్య

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ నగరపంచాయతీ చైర్మన్ జక్కుల వెంకయ్య సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని నగరపంచాయతీ కార్యాలయంలో కమిషనర్ వి.గోపయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో జరిగిన నగరపంచాయతీ ఎన్నికల సమయంలో చైర్మన్ పదవి కోసం తాను, ప్రస్తుత వైస్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ చేసుకున్న ఒప్పందం మేరకు రాజీనామా చేసినట్లు తెలిపారు. నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న తనతోపాటు పలువురు కౌన్సిలర్లు పట్టణాభివృద్ధి కోసం టీఆర్ఎస్‌లో చేరామన్నారు. గతంలో చేసుకున్న ఒప్పందానికి కట్టుబడి రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం చైర్మన్ పదవికి రాజీనామా చేశానని పేర్కొన్నారు. పట్టణాభివృద్ధికి గతంలో పాలకవర్గం ఏ విధంగా కృషి చేసిందో అదే విధంగా రానున్న రోజుల్లో కూడా నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ కూడా పని చేస్తారన్నారు. పట్టణాభివృద్ధికి తనతోపాటు పాలకవర్గ సభ్యులు సహకరిస్తారన్నారు.

పట్టణాభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే వీరేశం

హుజూర్‌నగర్ పట్టణాభివృద్ధితోపాటు టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కూడా కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం స్థానిక నగరపంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న చైర్మన్ జక్కుల వెంకయ్య, వైస్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ నగరపంచాయతీ ఎన్నికల సమయంలో చైర్మన్ పదవికి చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపారన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ జక్కుల వెంకయ్య, వైస్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసోజు శంకరమ్మవెంకటాచారి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి

భానుపురి (సూర్యాపేట) : వికలాంగులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం ఖాసీం, ఎమ్మార్పీఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు గుద్దేటి యల్లయ్యమాదిగ అన్నారు. సోమవారం స్థానిక కిరాణ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి వికలాంగునికి అంత్యోదయ కార్డులు ఇవ్వడంతోపాటు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఉచిత కరెంటు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో వికలాంగ విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు చింత సతీష్, జిల్లా అధ్యక్షుడు గిద్దె రాజేష్, ఎర్ర వీరస్వామి, యాతాకుల రాజయ్య, బోడ శ్రీరాములు, కనకయ్య, కర్ణ విజయరావు, రాములు, బహీర్‌బాబా, వెంకట్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, సోమయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికితీయాలి

ఆత్మకూర్–ఎస్ (సూర్యాపేట) : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే బాధ్యత అందరిపై ఉందని ఎస్ ఫౌండేషన్ చైర్మన్ గుంటకండ్ల సునీత అన్నారు. సోమవారం మండల పరిధిలోని నెమ్మికల్లు, కందగట్ల, ఆత్మకూర్, ఆదర్శ, ఏపూరు, రామన్నగూడెం, నసీంపేట, నెమ్మికల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గుంటకండ్ల సావిత్రమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామీణ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కాకి కృపాకర్‌రెడ్డి, దండుమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ బెల్లంకొండ యాదగిరి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతోపాటు సర్పంచ్‌లు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అమరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. తిరుమలగిరిలో నిర్మించనున్న బండి యాదగిరి స్మారక స్థూపం స్థలాన్ని సోమవారం పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 2న తిరుమలగిరిలో బండి యాదగిరి స్మారక స్థూపం సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం కొంతం సత్యనారాయణరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మంత్రి శ్రీనివాసరావు, జీడి భిక్షం, వెంకన్న, ధీన్‌దయాళ్, జయచందర్, సుభాష్‌రెడ్డి, సందీప్ నేత, యాదగిరి, బాలరాజు, అబ్బాస్, సోమయ్య పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

- డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్


మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ సుందరి కిరణ్‌కుమార్

పెన్‌పహాడ్ (సూర్యాపేట) : మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం అక్టోబర్ 2 వరకు వందశాతం పూర్తి చేయాలని డీఆర్‌డీఏ పీడీ సుందరి కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు స్త్రీ నిధి రుణాలు చెల్లించడంలో జిల్లాలోనే మండలం మొదటి స్థానంలో ఉందన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వం అర్హులైన ప్రతి మహిళకు చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎం అజయ్‌నాయక్, ఆడిటర్ కె.మల్లేష్, సీసీలు ఐతరాజు చెన్నయ్య, పద్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు రణపంగ నాగేంద్ర, సురుగు శైలజ, సోమ్లి ఉన్నారు.

స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేటటౌన్ : జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, జెడ్పీఉన్నత పాఠశాలలు, కేజీబీవీలో 2017–18 సంవత్సరంలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులు ఎన్ఎస్ఐజీఎస్ఈ స్కాలర్‌షిప్ కొరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులకు http://rcho arrhipr.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి : టీటీయూ


సభ్యత్వం అందజేస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ (సూర్యాపేట) : ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టపల్లి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలోని గుడెపుకుంట, న్యూర్జహాన్‌పేట, మాచారం తదితర పాఠశాలల్లో టీటీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువడిన నేపథ్యంలో కామన్ సర్వీస్ రూల్స్‌పై ఉన్న కోర్టు కేసులను తొలగింపజేసి వచ్చే దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టీ టీయూ జిల్లా అధ్యక్షుడు బచ్చుపల్లి శంకర్‌రావు, మండల అధ్యక్షుడు గునగంటి శ్రీనివాస్‌గౌడ్, ఎం. ఉదయ్ కుమార్, నరేష్, నాగయ్య, బి.శ్రీనివాస్ ఉన్నారు

బరిలోకి దిగితే.. పతకాల పంటే..!

యాదగిరిగుట్ట (ఆలేరు) :

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో 50 మందికి పైగా విద్యార్థులు, యువకులు వివిధ క్రీడల్లో రాణిస్తూ పతకాల పంట పండిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తూ తమ క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నారు. ఖోఖో, కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్, టెన్నిస్, స్పీడ్‌బాల్, టగాఫర్ క్రీడల్లో పాల్గొని ప్రతిభను నిరూపించుకుంటున్నారు. గ్రామంలోని కేసరి యువజన సంఘం ఆధ్వర్యంలో వంగపల్లిలోని ఉన్నత పాఠశాలలో పాఠశాల పీఈటీ వద్ద శిక్షణ తీసుకుని జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తున్నారు.



వంగపల్లి : బాల్‌బ్యాడ్మింటన్ ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థులు (ఫైల్)

ఆడాలనే కసి.. సాధించాలనే తపన ఉంటే అందనిది ఏదీ లేదని
న్నారు.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలువురు క్రీడాకారులు.
వాలీబాల్.. ఆట ఏదైనా గిరి గీసి బరిలోకి దిగితే పతకం సాధిం
గ్రామస్థాయి క్రీడాకారులుగా ప్రస్థానం ప్రారంభించి అంచెలంచె
రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాల పంట పండిస్తున్నా
వారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడా పోటీ
స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులపై ప్రత్యేక కథనాలు

విజే

ఖోఖోలో మేటి.. సింధుజా



గ్రామానికి చెందిన రేగు బాలనర్సయ్య -మంగమ్మల కూతురు సింధుజా. 2011లో ఢిల్లీలో జరిగిన స్పీడ్‌బాల్ ఫెడరేషన్ జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని రజత పతకాన్ని సాధించింది. తర్వాత తెలంగాణ స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరిలో జరిగిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఖోఖో పోటీల్లో మెరుగ్గా రాణించింది. ఈ స్థాయికి రావడానికి అంతా తన తండ్రియేనని సింధుజా గర్వంగా చెబుతోంది.

ఆట ఏదైనా ఈమెకు సాటి లేరు..



గ్రామానికి చెందిన కానుగు వెంకటేశ్వర్లు -కమలమ్మల కుతూరు రమ్య. 2014లో రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన టగాఫర్, 2015లో ఉత్తరప్రదేశ్‌లో జరిగిన త్రోబాల్, 2015 మే నెలలో ఢిల్లీలో జరిగిన స్పీడ్‌బాల్ జాతీయ క్రీడలో పాల్గొని రజత పతకాలను సాధించి రాష్ట్రానికి పేరు తెచ్చింది. నేను ఈ స్థాయికి రావడానికి మా తల్లిదండ్రులు, కేసరి యువజన సంఘమే కారణమని రమ్య అంటుంది. ప్రస్తుతం రమ్య హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లోని రెసిడెన్షియల్ పాఠశాలలో పీఈటీగా పనిచేస్తోంది.

పోటీల్లో 'స్పీడు'



వంగపల్లికి చెందిన సాయిరాం 2012-13లో ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి స్పీడ్‌బాల్ క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలో జరిగిన ఖోఖో క్రీడల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి పాల్గొని పతకాన్ని సాధించాడు. క్రీడల్లో ప్రారంభంలో ఓటమి చెందానని వెనక్కి తిరిగి చూడకుండా ధైర్యంతో ముందుకు వెళ్లడంతోనే నేను ఈ స్థాయికి వచ్చానని సాయిరాం అంటున్నాడు. ప్రస్తుతం భువనగిరిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్నాడు.

క్రికెట్, ఖోఖో పోటీల్లో కేక..



చెన్నైలో 2011-12లో, 2013లో గోవాలో జరిగి సీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఎంపికై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి జాతీయ స్థాయిలో ఆడారు. జాతీయ స్థాయి సీపీఎల్ క్రికెట్‌లో జట్టు సభ్యులతో కలిసి మంచి ప్రదర్శన కనబరిచాడు. అంతే కాకుండా రాష్ట్ర స్థాయిలో జరిగిన ఖోఖో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి అందరిని అబ్బుర పరిచాడు. నిరుపేద కుటుంబంలో పుట్టి జాతీయ స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడం సంతోషంగా ఉందని నరేష్ అంటున్నాడు. ప్రస్తుతం నరేష్ భువనగిరిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్నాడు.

మార్షల్ ఆర్ట్స్‌లో సూపర్ 'కిక్'


భూదాన్‌పోచంపల్లి (భువనగిరి) : మండలంలోని కప్రాయిపల్లి గ్రామానికి చెందిన గంగదేవి జంగయ్య కర్రసాము, కుంగ్‌ఫూ, కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తూ ప్రముఖులచే ప్రశంసలు పొందుచున్నాడు. ఇతనిది రైతు కుటుంబం. తల్లిదండ్రులు గంగదేవి శంకరయ్య, యాదమ్మ. ఆర్థిక పరిస్థితులు సరిగా లేక పదో తరగతితోనే చదువును ఆపేయాల్సి వచ్చింది. ఆ తర్వాత వ్యవసా యం, ఇటు టైలరింగ్ చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. క్రీడలపై ఉన్న మక్కువతో కరాటే నేర్చుకొన్నాడు. అందులో మెళకువలు నేర్చుకుని ఎందరో ఔత్సాహిక యువకులకు కరాటే, కర్రసాములో శిక్షణ ఇస్తున్నాడు. ఎక్కడ పోటీలు నిర్వహించిన అక్కడికి వారిని తీసుకెళ్లి వారిలోని ప్రతిభను వెలికి తీస్తున్నాడు.

జాతీయ స్థాయిలో సాధించిన విజయాలు..

- 2006లో హైదారాబాద్‌లో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో ప్రథమ బహుమతి పొందాడు.
- 2013లో మార్చిలో జార్ఖండ్‌లో జరిగిన ఆలిండియా సిలంబమ్ ఫెడరేషన్ పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు. వరల్డ్ సిలంబమ్ ఫెడరేషన్ ఆఫ్ మలేషియా పౌండర్ చనూర్దన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నాడు.
- 2014 ఏప్రిల్‌లో తమిళనాడులో జరిగిన ఆలిండియా సిలంబమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచాడు.
- 2014లో భువనగిరిలో నిర్వహించిన ఆల్‌స్టైల్ కంగ్‌ఫూ, కరాటే జాతీయ పోటీల్లో ప్రతిభ కనబర్చాడు.
- 2016లో పాండిచ్చేరిలో నిర్వహించిన నేషనల్ స్టూడెంట్ ఒలింపిక్స్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించాడు.
- 2016లో న్యూఢిల్లీలో నిర్వహించిన ఏషియా గేమ్స్‌లో పాల్గొని విశేష ప్రతిభతో ద్వితీయ స్థానంలో నిలిచాడు.

రాష్ట్రస్థాయిలో..

- 2012 ఫిబ్రవరిలో విశాఖపట్టణంలో చింతలపుడి కప్ 3వ రాష్ట్ర కిక్ బాక్సింగ్ పోటీల్లో సైతం పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నాడు
- 2012లో నల్లగొండ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతి పొందాడు.



జంగయ్య

కబడ్డీ.. కింగ్స్

నల్లగొండ టూటౌన్ : పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన దుగ్యాల సాయికిరణ్, లింగంపల్లి గ్రామానికి చెందిన తరి మధు కబడ్డీ క్రీడలో రాణిస్తున్నారు. నల్లగొండలోని బీసీ వసతిగృహంలో ఉంటూ బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నారు. చిన్ననాటి నుంచి క్రీడలపై ఉన్న ఆసక్తితో కబడ్డీలో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి గుర్తింపు పొందుపొందుతున్నారు. ఎప్పటికైనా దేశం తరపున కబడ్డీ పోటీల్లో పాల్గొనడమే తన లక్ష్యమని చెబుతున్నారు.. సాయికిరణ్, మధు.

సాయికిరణ్ సాధించిన విజయాలు..



- 2016 డిసెంబర్‌లో నల్లగొండలో జరిగిన ఎస్‌జీఎఫ్ 62వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు.
- 2015-16లో గుజరాత్‌లో జరిగిన 61వ ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు నుంచి ఆడాడు.
- 2015లో ఖమ్మంలోని సత్తుపల్లిలో ఒకటో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా జట్టును ద్వితీయ స్థానంలో నిలిపాడు.
- 2015లో ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ అండర్-16 కబడ్డీ పోటీల్లో పాల్గొని జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలిపాడు
- 2016లో వరంగల్ జిల్లా నర్సంపేటలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలిపాడు
- 2017 జనవరిలో మంచిర్యాల జిల్లాలో జరిగిన సబ్ జూనియర్ అండర్ 16 విభాగంలో పాల్గొని జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలిపాడు
- సబ్ జూనియర్ అండర్- 16 కబడ్డీ పోటీలకు ఆలిండియా స్పోర్ట్స్ అథారిటీ జట్టుకు ఎంపికయ్యాడు.

తరి మధు విజయాలు..



- 2016 డిసెంబర్‌లో నల్లగొండ జిల్లాలో నిర్వహించిన 62వ ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో తెలంగాణ జట్టు నుంచి పాల్గొన్నాడు
- 2013-14 విజయనగరం జిల్లాలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్ -14 విభాగంలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు
- 2014-15లో నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్- 14 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు
- 2014-15లో ఆదిలాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పైకా పోటీల్లో జిల్లా జట్టు నుంచి పాల్గొని మొదటి బహుమతిని కైవసం చేసుకున్నాడు.
- 2015-16లో ఎస్‌జీఎఫ్ అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకోవడంలో కీలక పాత్ర వహించాడు
- 2016 డిసెంబర్‌లో వరంగల్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్- 17 కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు
- అంతేకాకుండా 2015-16లో ఖమ్మంలో జరిగిన 55 కేజీల వెయిటింగ్ లిఫ్ట్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బహుమతి గెలుపొందాడు.

జాతీయ స్థాయికి ఎదగడం గర్వకారణం



ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎదగడం ఎంతో గర్వకారణం. వీరి కోసం ఛత్రపతి శివాజీ కబడ్డీ అండ్ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసి క్రీడల్లో ప్రోత్సహిస్తున్నా. వేసవి కాలంలో కూడా 30 మంది విద్యార్థులకు ఉచిత భోజన వసతి కల్పిస్తూ వేసవి క్రీడా శిబిరాలు నిర్వహించడం జరిగింది.

- బొమ్మపాల గిరిబాబు, బొట్టుగూడ పాఠశాల పీఈటీ, నల్లగొండ



...నిరూపిస్తు
...హాకీ, కబడ్డీ,
...చాల్సిందే.
...తెలుగా
...రు. మంగళ
...ల్లో జాతీయ

నేడు జాతీయ క్రీడా దినోత్సవం

- క్రీడా పోటీల్లో జాతీయ స్థాయిలో రాణిస్తోన్న ఉమ్మడి జిల్లా క్రీడాకారులు
- ఇప్పటికే ఎన్నో పతకాలు, ప్రశంసపత్రాలు కైవసం
- ఆదర్శంగా నిలుస్తున్న యువత, విద్యార్థులు

...తలు



హాకీ, నెట్‌బాల్ పోటీల్లో దిట్ట

గుర్రంపోడు (నాగార్జునసాగర్) : సాధారణంగా గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో కబడ్డీ, క్రికెట్, ఖోఖో లాంటి ఆటలకు మాత్రమే ఎక్కువగా ప్రాధాన్యం ఉంటుంది. పట్టణాలకే పరిమితమైన నెట్‌బాల్, హాకీ పోటీల్లోనూ రాణిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు.. గుర్రంపోడు మండలం పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు. 2011 సంవత్సరం నుంచి పాఠశాలకు చెందిన 95 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడల్లో, 8 మంది జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి బంగారు, కాంస్య పతకాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకొస్తున్నారు.


పాఠశాల ఆవరణలో నెట్‌బాల్ ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థులు (ఫైల్)

సాధించిన విజయాలు..

- ఈ ఏడాది నల్లగొండలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ హాకీ పోటీల్లో పాఠశాల విద్యార్థులు జిల్లా శ్రీకాంత్, నాగేంద్రబాబులు బంగారు పతకాలు, బొల్లం పవిత్ర, మీసాల నాగేశ్వరిలు కాంస్య పతకాలు సాధించారు.
- 2012–13లో ఢిల్లీలో జరిగిన నెట్‌బాల్ స్కూల్‌గేమ్స్‌లో పాఠశాల విద్యార్థి జిల్లా శ్రీమాన్ కాంస్య పతాకాన్ని సాధించాడు.
- 2013–14లో పంజాబ్, గుజరాత్‌లో జరిగిన నెట్‌బాల్, హాకీ స్కూల్‌గేమ్స్‌లో కురిపాటి రమణి (హాకీ), నవ్య(నెట్‌బాల్) పోటీల్లో మంచి ప్రతిభను కనబర్చారు.
- 2014–15లో ఉత్తరప్రదేశ్‌లోని గజియాబాద్, హరియాణాలోని రోహత్‌లో జరిగిన రాజీవ్‌గాంధీ ఖేల్ అభియాన్ పోటీల్లో బుషిపాక శివ(నెట్‌బాల్), జిల్లా శ్రీమాన్, బుషిపాక శిరీషలు(హాకీ) పోటీల్లో పాల్గొన్నారు.
- ఈఏడాది మహబూబ్‌నగర్‌లో జరిగిన జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్ నెట్‌బాల్ పోటీల్లో జిల్లా వంశీ బంగారు పతకం, మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ హాకీ పోటీల్లో జిల్లా శ్రీకాంత్ ప్రతిభ కనబర్చాడు.

హెచ్‌ఎం, పీడీల ప్రోత్సాహంతోనే..



పాఠశాల హెచ్‌ఎం, పీడీల ప్రోత్సాహం వల్లే ధైర్యంగా జాతీయ స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొంటున్నాం. చదువు, ఆటలు రెండు కళ్లు. ఒక్కదాన్ని కూడా నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్త పడుతున్నాం. జాతీయ పోటీల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరిగింది.


- జిల్లా వంశీ, జాతీయ క్రీడాకారుడు

ప్రతిభను వెలికితీసేందుకే..



గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు నిరంతర శిక్షణ ఇస్తున్నాం. తల్లిదండ్రుల సహకారం, పాఠశాల హెచ్‌ఎం ప్రోత్సాహం మరువలేనిది.

- వాడపల్లి రవీందర్, ఫిజికల్ డైరెక్టర్



కబడ్డీలో జాతీయ స్థాయికి..



హుజూర్‌నగర్ రూరల్ : హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామానికి చెందిన యరగాని గోవింద్ కబడ్డీ పోటీల్ల జాతీయ స్థాయిలో రాణిస్తున్నాడు. యరగాని చినవెంకయ్య, వెంకమ్మల చిన్న కుమారుడైన గోవింద్ పదో తరగతి వరకు హుజూరునగర్‌లో చదువుకున్నాడు. ఆ తర్వాత గ్రామపెద్దల సహకారంతో స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అకాడమీకి ఎంపికై కాకినాడలో కబడ్డీలో శిక్షణ పొందారు. ఓపక్క శిక్షణ పొందుతూనే మరో పక్క ఇంటర్ విద్యనభ్యసించాడు. శిక్షణకాలంలో ఉండగానే కాకినాడ స్పోర్ట్ హాస్టల్ నుంచి ఆలిండియా పోటీల్లో పాల్గొన్నారు. ఒడిశా, కర్నాటక, మధ్యప్రదేశ్‌లలో నిర్వహించిన ఆలిండియా కబడ్డీ పోటీల్లో రాష్ట్రం తరుపున ఆయన ఆడారు. ఆతర్వాత ఓపెన్ కేటగిరీలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. పోలీస్ ఉద్యోగం నిర్వహిస్తూనే 2008లో అస్సాంలో నిర్వహించిన 32వ జాతీయ కబడ్డీ క్రీడలలో రాష్ట్ర టీంలో ఆయన ఆడారు. ఆ తర్వాత పోలీస్ శాఖా తరుపున ఆలిండియా పోలీస్ మీట్ పోటీలలో నాలుగు సార్లు పాల్గొన్నారు. ప్రస్తుతం గోవింద్ తెలంగాణ స్టేట్ పోలీస్ టీంకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు.

స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం



హుజూర్‌నగర్ రూరల్ : హుజూర్‌నగర్ మండలం అమరవరం గ్రామానికి చెందిన కదిర వెంకట్‌రెడ్డి కబడ్డీ పోటీల్లో జాతీయ స్థాయిలో రాణిస్తున్నాడు. పదో తరగతి వరకు అమరవరంలో చదుకుని ఇంటర్ హుజూర్‌నగర్‌లో, డిగ్రీని కోదాడ ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేశారు. డిగ్రీ చదువుతున్నప్పుడే కబడ్డీలో సత్తా చాటేవాడు. ఉస్మానియా యూనివర్సిటీ తరపున కబడ్డీ టీంకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తూ 2007లో బెంగళూరులో నిర్వహించిన జాతీయ కబడ్డీ పోటీల్లో పాల్గొని మూడో స్థానంలో నిలిచారు. కాలక్రమేణా స్పోర్ట్స్ కోటాలో పోలీస్ ఉద్యోగం పొందారు. తర్వాత అలిండియా పోలీస్ మీట్ పంజాబ్‌లో 2 సార్లు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ఆడారు. ప్రస్తుతం తెలంగాణ స్టేట్ పోలీస్ టీం సభ్యుడిగా ఉన్నారు.

పాఠశాల, ఊరికి పేరు తెస్తున్న విద్యార్థులు

మఠంపల్లి (హుజూర్‌నగర్) : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని అల్లీపురం, బీల్యానాయక్‌తండా ఉన్నత పాఠశాలల విద్యార్థులు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో రాణిస్తూ ఇటు పాఠశాల, అటు గ్రామానికి పేరు తీసుకొస్తున్నారు. మరో మూడు రోజుల్లో సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌లో జరిగే రూరల్ ఒలింపిక్స్ జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. అల్లీపురం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు కల్పన, నితిన్‌లు 2016లో అండర్– 17 విభాగంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనగా, భూక్యా కల్పన వైజాగ్‌లో జరిగిన జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొన్నారు. అంతేగాక 2017లో అథ్లెటిక్స్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాదించింది. అదేవిధంగా బీల్యానాయక్‌తండా జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు ధరావత్ వంశీ, బాణోతు దివ్యలు 2016లో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్, ఖమ్మం జిల్లా మణుగూరు, 2017లో నల్లగొండలో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ప్రస్తుతం అల్లీపురం పాఠశాల విద్యార్థులు చిరంజీవి, వీరబాబు, నర్సింహారావు, రాజేష్, బ్రహ్మారెడ్డి, నూర్జహాన్, నాగమణి ఖోఖో పోటీలలో పాల్గొంటుండగా, బీల్యానాయక్‌తండా విద్యార్థులు వంశీ, దివ్యలు వాలీబాల్ పోటీలలో జాతీయస్థాయిలో పాల్గొననున్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాటు పీఈటీలు సీతారాంరెడ్డి, మైసయ్యగౌడ్‌లను ఎంఈఓ చత్రునాయక్, హెచ్‌ఎంలు కె.బాబు, సీవీ.రావు, పలువురు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందిస్తున్నారు.


జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన అల్లీపురం విద్యార్థులు (ఫైల్)


జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన బీల్యానాయక్‌తండా విద్యార్థులు (ఫైల్)

పీఈటీ, హెచ్‌ఎం ప్రోత్సాహం వల్లే..




వాలీబాల్ పోటీల్లో జాతీయస్థాయి బహుమతి సాధించాలని ఉంది. పీఈటీ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తుంటే ఎంతో ఆనందంగా ఉంటుంది. ఎలాగైనా జాతీయస్థాయిలో పతకాన్ని సాధించి పాఠశాలకు, గ్రామానికి పేరు తెస్తా.

- బాణోతు దివ్య, వాలీబాల్ క్రీడాకారిణి, బీల్యానాయక్‌తండా

ఫుట్‌బాల్‌లో అక్కాచెల్లెళ్లకు ప్రశంసల జల్లు

మోత్కూరు (తుంగతుర్తి) : మోత్కూరు మండల కేంద్రానికి చెందిన ఎం.మానస, వెన్నెల అక్కాచెల్లెళ్లు ఫుట్‌బాల్ పోటీల్లో సత్తా చాటుతున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీల్లో పలు పతకాలు, ప్రశంసపత్రాలు అందుకున్నారు. వీరి తండ్రి యాదయ్య ఓ ప్రైవేట్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. తన తండ్రి సలహాలు, సూచనలు పాటిస్తూ ఫుట్‌బాల్‌లో ప్రతిభను కనబర్చడంతో స్పోర్ట్స్ కోటాలో సీట్లు పొంది కళాశాల విద్యను అభ్యసిస్తున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లాలోని బీసీనగర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మానస బీజెడ్‌సీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. అండర్ –19 విభాగంలో 2011, 2015లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆధ్వర్యంలో రాజస్థాన్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని సిల్వ ర్ మెడల్ సాధించింది. 2016 బిహార్‌లో జరిగిన షూటింగ్‌బాల్‌లో సత్తాచాటింది. అదే సంవత్సరంలో ముంబయ్‌లో జరిగిన జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఖమ్మం, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనకబర్చి ప్రశంసపత్రాలు అందుకుంది. చిన్నకూతురు వెన్నెల హైదరాబాద్‌లోని ఉప్పల్ ఎస్.ఆర్.జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపీసీ చదువుతోంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో జరిగిన జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొని తన ప్రతిభ కనబర్చింది. 2017లో అండర్ –19 విభాగంలో హైదరాబాద్‌లో జరిగిన ప్రధానమంత్రి ఫుట్‌బాల్ (ఓర్జా) కప్‌లో పాల్గొని ద్వితీయ స్థానంలో సిల్వర్ మెడల్ సాధించింది. ఫుట్‌బాల్ పోటీల్లో జాతీయ స్థాయిలో రాణిస్తున్న అక్కాచెల్లెళ్లను పలువురు అభినందిస్తున్నారు.


ఫుట్‌బాల్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన వెన్నెల


మానస


వెన్నెల

సాగర్ ప్రాజెక్టు వద్ద ఉద్రిక్తత

- సీపీఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా
- ప్రాజెక్టుపైకి వెళ్లేందుకు యత్నం
- గేటు తోసుకుని వెళ్లి ఎర్త్‌డ్యాంపై ర్యాలీ
- జలాశయంలో మానవహారం


మానవహారం నిర్వహిస్తున్న నాయకులు


ఎర్త్‌డ్యాంపై ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు, సీపీఎం నేతలు

పెద్దవూర (నాగార్జునసాగర్) :

ప్రజల తాగు, సాగు నీటి అవసరాలకోసం కర్ణాటక ఆల్మట్టి డ్యాం నుంచి నాగార్జునసాగర్ జలాశయానికి తక్షణమే నీటిని విడుదల చేయించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని సీపీఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీ పిల్లర్ వద్ద ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల నుంచి తరలివచ్చిన కార్యకర్తలు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సాగర్ జలాశయం ప్రధాన ప్రాజెక్టుపైకి వెళ్లటానికి అనుమతి లేదని పోలీసులు చెప్పటంతో అక్కడి నుంచి ఎర్త్‌డ్యాం గేటు వద్దకు చేరుకున్నారు. జలాశయంలోకి వెళ్లడానికి నిషేధాజ్ఞలు ఉన్నాయని.. లోనికి వెళ్లడానికి వీల్లేదని పోలీసులు వారించారు.8వ గేటు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. గేటును బలవంతంగా లాగి ఎర్త్‌డ్యాం పైకి చేరుకుని ర్యాలీగా రెండు కిలోమీటర్లు వెళ్లి జలాశయంలోకి చేరుకున్నారు. జలాశయ సమీపంలో మానవహారం నిర్వహించి జలాశయంలోకి దిగి నీటిని తాగి అక్కడే పులిహోర తిని నిరసన వ్యక్తం చేశారు.

సీపీఎం నాయకులపై కేసునమోదు

నాగార్జునసాగర్ : సీపీఎం నాయకులపై కేసు నమోదు చేసినట్లు సాగర్ ఎస్‌ఐ గౌరునాయుడు సోమవారం తెలిపారు. ధర్నా పిలుపు మేరకు ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ఎర్తుడ్యాంపైకి చొచ్చుకుపోవడంతో వారిపై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

కమీషన్ల కోసమే కొత్త ప్రాజెక్టులపై సీఎంకు ఆసక్తి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని


మాట్లాడుతున్న జూలకంటి

పెద్దవూర (నాగార్జునసాగర్) : కొత్త ప్రాజెక్టులు నిర్మిస్తే కమీషన్లు వస్తాయన్న ఆశతోనే సీఎం కేసీఆర్ వాటిపై ఆసక్తి చూపుతున్నారని, ఉన్న ప్రాజెక్టులను పరిరక్షించుకునే సామర్థ్యం ఆయనకు లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. సోమవారం ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల రైతాంగం, సీపీఎం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ పైలాన్ పిల్లర్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న భూములన్నింటినీ సాగులోకి తెస్తామని, కోటి ఎకరాలకు సాగునీటిని అందిస్తామని కేసీఆర్ పదేపదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. కొత్త సాగు సంగతి దేవుడెరుగు ఉన్న సాగు కోల్పోయే పరిస్థితి తెలంగాణలో ఉందని గ్రహించాలని అన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు అక్రమంగా ప్రాజెక్టులు నిర్మించి నీటిని అక్రమంగా నిల్వ చేసి చుక్క నీరు వదలక పోవడంతో ఈ ప్రాంతంలో దుర్భిక్షం నెలకొందన్నారు. దేశంలోనే అత్యంత ఆదర్శనీయమైన, ప్రతిష్టాత్మకమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇవాళ అర్థం లేని ప్రాజెక్టుగా మారిందని, ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమావేశమై కృష్ణా బోర్డుతో చర్చలు జరిపి వచ్చే నీటిని దామాషా పద్ధతిలో ఎప్పటికప్పుడు పంపకాలు చేస్తే తప్ప నాగార్జునసాగర్ ఆయకట్టు రైతాంగం, ప్రజలకు న్యాయం జరిగే పరిస్థితి లేదన్నారు. సీఎం కేసీఆర్ గోదావరి జలాలు, గోదావరి నదిపై ప్రాజెక్టులు, ఆ ప్రాంతంలో ఉన్న జిల్లాల గురించే మాట్లాడుతూ కృష్ణా నది, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి విషయంలో ఏనాడూ సమీక్ష నిర్వహించిన దాఖలాలు లేవన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, నున్నా నాగేశ్వర్‌రావు, బండా శ్రీశైలం, డబ్బికార్ మల్లేశం, మామిడి సర్వయ్య, మట్టయ్య, ఎండీ.సలీం, నాగార్జున, సయ్యద్ హాశం, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు, శేఖర్‌రావు, ప్రభావతి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కేజీబీవీ సిబ్బంది వేతనాలు పెంచాలి


ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న నర్సిరెడ్డి

భువనగిరిటౌన్ : తెలంగాణ రాష్ట్ర కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, స్టాఫ్ వర్కర్లకు ప్రభుత్వం వేతనాలు పెంచాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై పక్షపాత దోరణి అవలభిస్తున్నాయని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి.. సమాన వేతనం అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహాంగీర్, మెతుకు సైదులు, యాదయ్య, అరుణ, లక్ష్మి, నర్సింహులు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దశరథ, మహేష్, గణేష్ పాల్గొన్నారు.

నేడు పశువుల బీమా పథకం ప్రారంభం

- అర్వపల్లిలో కార్యక్రమం
- హాజరుకానున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలు


సభాస్థలిని పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

అర్వపల్లి (తుంగతుర్తి) : తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ ఉమ్మడి జిల్లాకు సంబంధించిన పాడి పశువుల బీమా పథకాన్ని మంగళవారం అర్వపల్లిలో ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా జరిగే సభకు రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బూర నర్సయ్యగౌడ్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరుకానున్నారు. ఈ మేరకు పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి జిల్లా ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్ సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మేలు జాతి పశువుల ప్రదర్శన ఉంటుందని చెప్పారు. స్టాళ్లను ఏర్పాటు చేసి ఇందులో పశువులను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. స్థానిక శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం ఎదుట గల స్థలంలో సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పశగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పథకంలో పాడిపశువులకు ఒక్కోదానికి రూ.10 వేల విలువ చేసే పశువుకు ప్రీమియం రూ.177 రైతు చెల్లించాల్సి ఉండగా అందులో సబ్సిడీ 80 శాతం ప్రభుత్వం చెల్లిస్తుందని కేవలం 20 శాతం రైతు చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు బత్తుల రవి, నాగమల్లేశ్వర్‌రావు, గోపాలమిత్రలు కె శ్రీనివాసరెడ్డి, లింగయ్య, సోమయ్య, ప్రసాద్, సురేందర్, అర్జున్, లింగమూర్తి, లింగమల్లు, వెంకన్న, సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేదపండితులపై క్రమశిక్షణా చర్యలు

- సాయంత్రం తిరిగి విధుల్లోకి..

యాదగిరికొండ (ఆలేరు) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనారసింహస్వామి దేవస్థానంలో సోమవారం ఉదయం ఐదుగురు పండితులు, సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేశారు. వారు సంజాయిషీ ఇవ్వడంతో సాయంత్రం ఆలయ ఈఓ గీతారెడ్డి తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. వివరాల ప్రకారం.. ఆదివారం స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి ప్రభుత్వ విప్ సునీతా మహేందర్‌రెడ్డి వచ్చారు. ఆ సమయంలో ఆమెకు ఆశీర్వచనం చేసేందుకు.. ఐదుగురు వేద పండితుల్లో ఎవరూ అందుబాటులోలేరు. వారి సమయం కంటే ముందుగానే విధుల నుంచి వెళ్లిపోయారు. దీంతో ప్రభుత్వ విప్ సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఈఓ గీతారెడ్డి వేద పండితులు, ఆలయ సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో ఈఓకు.. దేవస్థానం అధికారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారులు హుండీ లెక్కింపును సైతం నిలిపివేయడానికి సిద్ధపడడంతో ఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సస్పెండైన వేదపండితులు, సూపరింటెండెంట్ ఈఓ గీతారెడ్డికి సంజాయిషీ పత్రం రాసి ఇవ్వడంతో సస్పెన్షన్ ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి : ప్రభుత్వ విప్


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ సునీత

రాజాపేట (ఆలేరు) : ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతారెడ్డి అన్నారు. సోమవారం భారత సేవాశ్రమ సంఘం హైదరాబాద్ సహకారంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేజీ టు పీజీ విద్య అమలులో భాగంగా గురుకులాల ఏర్పాటు, అంగన్‌వాడీల బలోపేతం, ప్రాథమిక స్థాయినుంచి ఆంగ్లబోధన, ఇంటర్మీడియట్ గురుకులాల ఏర్పాటుకు కేసీఆర్ కృషిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తూ డ్రాపవుట్స్ లేకుండా చూస్తున్నామన్నారు. అనంతరం భారత సేవాశ్రమ సంఘం నిర్వాహకుడు మునీశ్వరానంద స్వామీజీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 20వేల మంది విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమలో ఎంపీపీ పులి సత్యనారాయణ, జెడ్పీటీసీ రాజిరెడ్డి, ఎంఈఓ కృష్ణ, సర్పంచ్ ఊట్కూరి భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఎర్రకోకుల కృష్ణ, ఎస్‌ఎంసీ చైర్మన్ జశ్వంత్, నాయకులు వెంకట్‌రాంరెడ్డి, రాఘవరెడ్డి, అశోక్ గౌడ్, హెచ్‌ఎం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

హుజూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగ సంక్షేమానికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం పాటుపడుతోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ నడుం కట్టాడన్నారు. భూముల సర్వేను పారదర్శకంగా నిర్వహించి అవినీతికి అవకాశం లేకుండా రైతులకు తమ భూములపై హక్కులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతులతో సంఘాలు ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయిలో రూ.6,500 కోట్ల బడ్జెట్ కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణాధికారిని నియమించి భూ పరీక్షల ద్వారా ఏఏ పంటలు సాగుచేయాలో రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పాటుపడుతున్నాడన్నారు. సమావేశంలో నగరపంచాయతీ చైర్మన్ జక్కుల వెంకయ్య, వైస్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాసోజు శంకరమ్మ, నాయకులు వెంకటాచారి, కోలపూడి దయాకర్, నర్సింహాచారి, జక్కుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.


ధర్మభిక్షం సేవలు మరువలేనివి


ధర్మభిక్షం విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

చండూరు (మునుగోడు) : తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రముఖ పాత్ర పాత్ర పోషించిన ధర్మబిక్షం సేవలు మరువలేనివని గీత పనివారల సంఘం జాతీయ అధ్యక్షుడు బొమ్మరగోని ప్రభాకర్ అన్నారు. సోమవారం బంగారిగడ్డ గ్రామంలో నవయుగ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్మబిక్షం విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా నర్సింహారెడ్డి జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. కల్లు గీత కార్మికులను కాపాడిన ఘనత ధర్మబిక్షానికే దక్కిందన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట ఉపాధ్యక్షుడు పల్లె రవికుమార్ మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకానికి ధర్మబిక్షం పేరు పెట్టేలా సీఎం కేసీఆర్‌తో మాట్లాడుతానని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, ఏఐటీయూసీ రాష్ట ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రావు, వెంకన్న, తిప్పర్తి యాదయ్య, పల్లె వినయ్‌కుమార్, రచయిత కేవీఎల్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మందడి నర్సింహారెడ్డి, మాదగోని విజయలక్ష్మి, బోయపల్లి భిక్షమయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్, అరుణ్ పాల్గొన్నారు.



ఇదీ చేనేత లెక్క



రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు :

రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇళ్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్టనష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41,337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%
తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4%
నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3%
మేడ్చల్ జిల్లా చివరి స్థానం

ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.

ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.

అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

వెండితెర



నవ్య : అర్జున్‌రెడ్డి
కిశోర్ : వివేకం
తేజా మూవీమ్యాక్స్ : జయ జానకి నాయక
అలంకార్ : వీఐపీ – 2
తిరుమల (వీఆర్‌డీఆర్ సినిమాస్) : ఫిదా

బొజ్జ గణపయ్యకు పూజలు



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో పూజలు చేస్తున్న భక్తులు



సూర్యాపేటరూరల్ : కేసారం గ్రామంలో..

భానుపురి : సూర్యాపేట పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహాల వద్ద సోమవారం నాలుగో రోజు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల పులిహోర పంపిణీ చేశారు. మరికొన్ని చోట్ల అన్నదానం నిర్వహించారు.

సూర్యాపేటరూరల్ : మండలంలోని కేసారం గ్రామంలో శ్రీ గణేశ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. మండపాన్ని కొబ్బరి మట్టలతో అందంగా అలంకరించడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి చూపరులను ఆకట్టుకుంటోంది. అనంతరం భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువసేన అధ్యక్షుడు పంతం సైదులు, ప్రధాన కార్యదర్శి పంతం జనార్దన్, ఉపాధ్యక్షుడు శ్రీను, కమిటీ సభ్యులు పెద నాగయ్య, నాగరాజు, గంగయ్య, సంపత్ పాల్గొన్నారు.

చివ్వెంల మండలంలో..

చివ్వెంల : మండల వ్యాప్తంగా ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల వద్ద ప్రజలు సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో వేద పండితులు శ్రీనివాస్‌శర్మ పలు మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తండు నాగరాజుగౌడ్, తండు మల్లయ్యగౌడ్, కొండ వెంకన్నగౌడ్, పనస వెంకన్నగౌడ్, పనస యల్లయ్యగౌడ్, తండు సైదులుగౌడ్, తండు లక్ష్మణ్‌గౌడ్, తండు వెంకటయ్య, కొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

సూర్యాపేటరూరల్ : ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతర్ చేసినందుకు గాను మండలంలోని రాయినిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి గుగులోతు హర్సింగ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. రాయినిగూడెం పరిధిలో పిల్లలమర్రి స్టేజీ వద్ద 505 సర్వే నంబర్‌లో అక్రమంగా తన భూమిలో కొంతమంది ప్రహరీ కడుతున్నారని గ్రామానికి చెందిన నంద్యాల నర్సిరెడ్డి డీపీఓకు నవంబర్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా జిల్లా పంచాయతీ అధి కారి రామ్మోహన్‌రావు సంబంధిత భూమిలో కట్టిన ప్రహరీని కూల్చివేయించాలని కార్యదర్శి హర్సింగ్‌కు ఆదేశాలు జారీ చేసినా కూల్చలేదు. దీంతో హర్సింగ్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ సస్పెండ్ చేసినట్టు ఎంపీడీఓ నాగిరెడ్డి తెలిపారు.

చిన్నారులకు ఎంఆర్ టీకా



పెన్‌పహాడ్ : మండలంలోని చెట్లముకుందాపురం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఎంఆర్ టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు గౌడ్, ఉపసర్పంచ్ ఉప్పల మోహన్‌రావు, హెచ్‌ఎం శంకర్‌నాయక్, ఉపాధ్యాయులు చాంద్ పాషా, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టీటీయూలో చేరిక

సూర్యాపేటటౌన్ : మోతె మండలానికి చెందిన ఉపాధ్యాయులు సోమవారం పట్టణంలోని టీటీయూ కార్యాలయంలో ఆ సంఘంలో చేరారు. చేరిన వారిలో పి.సురేష్, ఎన్.రాములు, హరికృష్ణ, సత్యనారాయణ, నాగరాజు ఉన్నా రు. కార్యక్రమంలో ఎం.రాధాకృష్ణ, శంకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రావు, ప్రవీణ్, శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఆత్మకూర్(ఎస్) : జిల్లాకేంద్రంలో మంగళవారం నిర్వహించే మోహన్‌రెడ్డి సంతాపసభ పోస్టర్‌ను సోమవారం నెమ్మికల్లులో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు తండు నాగరాజు, కుంచం సైదులు, బొల్లె వెంకన్న, నర్సిరెడ్డి, రాంరెడ్డి ఉన్నారు.

సర్పంచ్, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

దురాజ్‌పల్లి : గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం చేసిన సర్పంచ్, కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఆత్మకూర్ మండలం ఇస్తాళాపురం గ్రామ వార్డు మెంబర్లు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ సురేంద్రమోహన్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫోర్జరీ సంతకాలు, తప్పుడు బిల్లులు బయటపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ తూడి రాములు, రవి, చంద్రశేఖర్, మహేష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

దురాజ్‌పల్లి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి జిల్లా కమిటీ కోరింది. ఈ మేరకు ఆ సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ సురేంద్రమోహన్, జేసీ సంజీవరెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ముందుగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాక్టో జిల్లా ఇన్‌చార్జి మట్టిపల్లి రాధాకృష్ణ, ఎస్‌టీయూటీఎఫ్, టీటీఎఫ్, టీపీఆర్‌టీయూ, టీటీయూ అధ్యక్ష, కార్యదర్శులు యతిపతిరావు, అంజన్‌రెడ్డి, ప్రతాప్, ప్రభాకర్, వెంకటయ్య, వెంకన్న, శంకర్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధ మహిళలకు చీరల పంపిణీ

చివ్వెంల : మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామంలో గల ఆలేటి అటం వరల్డ్ అనాథాశ్రమంలో సోమవారం 40 మంది వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్, ఆశ్రమ నిర్వాహకురాలు వనజ శ్రీనివాస్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

దురాజ్‌పల్లి : కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధనమూర్తి, సోమయ్య, నాగమణి, మంగా, సయ్యద్, లక్‌పత్ నాయక్, సత్యనారాయణ, వీరారెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

Zone Guide

నేడు కోదండరాం రాక

భానుపురి : సూర్యాపేటలోని సిద్ధార్థ హైస్కూల్‌లో మంగళవారం జరిగే మార్క్సిస్టు మేధావి, విసవరం మోహన్‌రెడి సంతాపసభకు టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం రానున్నట్లు జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ మండారి ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటలకు జరిగే ఈ సభకు ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ట్రస్మా పట్టణ కమిటీ ఎన్నిక

సూర్యాపేటటౌన్ : పట్టణంలో సోమవారం ఎస్‌ఎల్‌ఎస్ పాఠశాలలో జరిగిన ట్రస్మా జనరల్ బాడీ సమావేశంలో ఆ సంఘం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా 40 మంది కరస్పాండెంట్లుగా, సభ్యులు శేషగాని శ్రీనివాస్‌గౌడ్, రామసాని శ్రీనివాస్‌నాయుడు, గుడిమల్ల సంతోష్‌శర్మ, గోళ్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పులుసు వెంకటేశ్వర్లు, సభాధ్యక్షులుగా, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మారం లింగారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మద్ది హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులంతా వెళ్లి డీఈఓ వెంకటనర్సమ్మను కలిశారు.

టీజేఏసీ పట్టణ కన్వీనర్‌గా యాదగిరి



భానుపురి : టీజేఏసీ సూర్యాపేట పట్టణ కన్వీనర్‌గా తీగల యాదగిరిని నియమిస్తున్నట్లు ఆ సంఘం నియోజకవర్గ కన్వీనర్ మండారి ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్నందుకు పట్టణ కన్వీనర్‌గా నియమించినట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ‘తన్నీరు’

భానుపురి : బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తన్నీరు రాంప్రభును నియమిస్తూ ఆ సంఘం తెలంగాణ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో సోమవారం నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాంప్రభు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడి నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్వ్యూ



పేరు : అనంతరావు
అంశం : హాస్టల్‌లో వసతులు
హోదా : బీసీ హాస్టల్ వార్డెన్

పెన్‌పహాడ్ :

ప్రశ్న : మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలుర వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు?

జవాబు : మా వసతి గృహంలో మంది 100 విద్యార్థులకు ఉండేందుకు అవకాశం ఉంది. ఇప్పటి వరకు 76 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారు.

ప్రశ్న : విద్యార్థులకు పరిశుభ్రమైన నీళ్లు అందిస్తున్నారా?

జవాబు : విద్యార్థులకు పరిశుభ్రమైన మినరల్ నీటిని అందిస్తున్నాం.

ప్రశ్న : విద్యుత్ సమస్య లేకుండా ఏమైన చర్యలు తీసుకున్నారా?

జవాబు : హాస్టల్‌లో విద్యుత్ పోయిన వెంటనే ఆటోమెటిక్ లైట్లు వెలిగే విధంగా ఇన్వర్టర్ ఏర్పాటు చేశాం.

ప్రశ్న : విద్యార్థులకు ట్యూటర్స్‌తో చదువు చెప్పిస్తున్నారా?

జవాబు : ప్రస్తుతం ముగ్గురు ట్యూటర్స్‌తో విద్యార్థులకు విద్యనందిస్తున్నాం.

ప్రశ్న : విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు సక్రమంగా ఇస్తున్నారా?

జవాబు : ఈ సంవత్సరం విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇంకా అందించలేదు.

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
   1) ఎరుపు 2) నలుపు
   3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
   1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
   2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
   3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
   4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
   1) క్రిట్రాన్ 2) MOSFET
   3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
   1) సిలికాన్ 2) కార్బన్
   3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
   1) ఇనుము 2) కార్బన్
   3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
   1) అతినీలలోహిత కిరణాలు
   2) మైక్రో తరంగాలు
   3) పరారుణ వికిరణం
   4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
   1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
   3) పాలి వినైల్ క్లోరైడ్
   4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
   1) పొటాషియం క్లోరైడ్
   2) సెల్యూలోజ్ నైట్రేట్
   3) పొటాషియం నైట్రేట్
   4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
   1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
   2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
   3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
   4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
   1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
   1) బెర్నౌలీ సిద్ధాతం
   2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
   3) పాస్కల్ సూత్రం
   4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
   1) మైక్రో తరంగాలు
   2) పరారుణ తరంగాలు
   3) శబ్ద తరంగాలు
   4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
   1) అనునాద శబ్దం
   2) సంపోషక వ్యతికరణం
   3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
   4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
   1) ఎరుపు 2) తెలుపు
   3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
   1) అనుదైర్ఘ్య తరంగాలు
   2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
   4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.

పదో తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

Real Numbers

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \le r \le b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

Since $o \le r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as

$x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..


Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్షైర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వ వార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



రూ.1, 03,116 పలికిన గణేష్ లడ్డూ


గణేష్ లడ్డూను దక్కించుకున్న దామోదర్‌రెడ్డి దంపతులు

హుజూర్‌నగర్ : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వివిధ కాలనీల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని 2వ వార్డులో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద 27 కేజీల లడ్డూ వేలం పాట పోటాపోటీగా కొనసాగింది. పట్టణానికి చెందిన చైతన్య విద్యా సంస్థల అధినేత మేరెడ్డి దామోదర్‌రెడ్డి రూ. 1,03,116లకు లడ్డూను దక్కించుకున్నారు.


ఎన్‌జీవోస్ కాలనీలో పూజలు చేస్తున్న మహిళలు

అదేవిధంగా పట్టణంలోని మటన్ మార్కెట్ వీధిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహంవద్ద వేలాది మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులుపాల్గొన్నారు.

సమస్య పరిష్కారంలో ముందుండాలి

- 'ప్రజావాణి'లో వినతులు స్వీకరించిన కలెక్టర్ సురేంద్రమోహన్
- సంక్షేమ పథకాలపై సమీక్ష


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లా అధికారులు ముందుండాలని కలెక్టర్ సురేంద్రమోహన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో సమస్య ఉంటే కాని కలెక్టరేట్ వరకు రారని అలాంటి వారి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. అధికారులు జనహితపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని, అప్పుడే ప్రజలు కలెక్టరేట్ వరకు ఫిర్యాదుల కోసం వచ్చే అవకాశం ఉండదన్నారు. అనంతరం వివిధ సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గొర్రెల పంపిణీ కార్యక్రమంపై నియమించిన మండల స్థాయి అధికారులను పథకం స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే జిల్లాలో పంపిణీ చేసిన గొర్రెల యూనిట్లను పరిశీలించిన అధికారులు కొందరు మందులు అందుబాటులో లేనట్లుగా యాదవులు తెలిపారని పేర్కొన్నారు. కొందరు అధికారులు గొర్రెల యూనిట్లను పరిశీలించలేదని తెలపడంతో కలెక్టర్ మండిపడ్డారు. అధికారులు నిర్లక్ష్యం వహించరాదని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చాలన్నారు.

కనబడని చేనేత వస్త్రాలు

ప్రతి సోమవారం అధికారులు ఉద్యోగులు, సిబ్బంది తప్పనిసరిగా చేనేత వస్త్రాలు ధరించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అధికారులు పాటించడం లేదు. ప్రారంభంలో చేనేత వస్త్రాలతో కళకళలాడేది. జిల్లా అధికారులే పాటించక పోవడంతో కింది స్థాయి సిబ్బంది కూడా పాటించడం లేదని అంటున్నారు.

18 సార్లు ఫిర్యాదు చేశా..



నా అన్న మీసాల సైదులు నాకు వచ్చేవాటా పొలాన్ని అక్రమంగా పట్టా చేయించుకున్నాడు. ఇదేమిటని అడిగితే దౌర్జన్యానికి పాల్పడుతున్నాడు. ఈ విషయంపై గతంలో ప్రజావాణి కార్యక్రమంలో 18 సార్లు ఫిర్యాదు చేశాను. అయినా నేటికి సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

- జాన్ కుమార్, కల్మల చెరువు, గరిడేపల్లి మండలం

ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకోవాలి



మేళ్లచెరువు గ్రామ పరిధిలోగల మైహోమ్ సిమెంట్ పరిశ్రమ గ్రామ నక్షలో గల 24 అడుగుల వెడల్పు గల దారిని, కీర్తి సిమెంట్ పరిశ్రమ మొగలికుంట చెర్వు కట్టలను ఆక్రమించుకున్నది. ఈ రెండు పరిశ్రమలు కలసి 1057 సర్వే నంబర్‌లో 250 ఎకరాల భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నవి. అదే విధంగా మైనింగ్ కోసం తొవ్విన గుంతలను పూడ్చకుండా వదిలేస్తున్న సిమెంట్ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి.

- గోవర్ధన్‌రెడ్డి, మేళ్లచెరువు

మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలి

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటరూరల్ : ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు ఇవ్వాలనే సంకల్పంతో చేపట్టిన మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ కులాల అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట మండలం ఇమాంపేటలో కొనసాగుతున్న మిషన్ భగీరథ పనులను కలెక్టర్ కే.సురేంద్రమోహన్‌తో కలిసి ఆయన పరిశీలించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సూర్యాపేట, కోదాడ నియోజకవర్గ ప్రజలకు 2018 జనవరి 1 నుంచి రక్షిత మంచినీరు అందించేందుకు మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. పనుల్లో జాప్యం చేసే అధికారులను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిర్దేశించిన సమయంలో అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనువాస్‌గౌడ్, ఎంపీపీ వట్టే జానయ్య యాదవ్, మిషన్ భగీరథ ఎస్ఈ మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం


బహుమతులను అందజేస్తున్న కలెక్టర్ సురేంద్రమోహన్

దురాజ్‌పల్లి (సూర్యాపేట) :

ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సురేంద్రమోహన్ బహుమతులు ప్రదానం చేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమోంటోలు అందించి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం బాబురావు, ఎంఈఓ గ్లోరీ, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : చింతలపాలెం మండలం గుడిమల్కాపురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వెనుక గల వీధుల్లో మురుగు నీరు ప్రవహిస్తోంది. దీంతో సమీప నివాసాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

ఫొటో పంపిన వారు : రాజనాల శ్రీను, గుడిమల్కాపురం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

ఆఖరి మజిలీకి..

ఆరడుగుల జాగా కరువు

- గ్రామాల్లో శ్మశాన వాటికలు లేక ఇబ్బందులు
- రోడ్లు, చెరువు కట్టలపై ఖననం
- అభ్యంతరం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



బూరుగడ్డ రహదారి పక్కనే మృతదేహాన్ని పూడ్చిన ప్రదేశం



హుజూర్‌నగర్ రూరల్ :

ఆ గ్రామాల్లో ఎవరైన 'కాలం' చేశారంటే చాలు.. కుటుంబికులు 'చచ్చి' బతకాల్సిందే.. ఆరడుగుల జాగా కోసం ఇంటి నుంచి గ్రామ పొలిమెర వరకు జల్లెడ పట్టాల్సిందే. అయినా ఎక్కడ దొరక్కా రహదారుల వెంట పాతి పెట్టాల్సిన దుస్థితి ఆ గ్రామాల ప్రజలది. జీవితంలో చివరి మజిలీ అయిన శ్మశాన వాటికలకు స్థలాలు కరువై పలువురు అష్టకష్టాలు పడుతున్నారు. మండలంలోని బూరుగడ్డ, మాచవరం, మగ్రిగూడెం, కరక్కాయలగూడెం తదితర గ్రామాల్లో శ్మశాన వాటికలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు వారి వ్యవసాయ భూముల్లో ఖననం చేసుకుంటుండగా.. భూములు లేనివారు చెరువు కట్టలు రహదారుల వెంట దహన సంస్కారాలు చేస్తున్నారు. గ్రామాల్లో వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారికి వారి ఆచారాల ప్రకారం దహన సంస్కారం, ఖననం చేయాల్సి ఉంటుంది. అయితే రహదారుల వెంట, ప్రైవేట్ స్థలాల్లో చేస్తుండడంతో మిగతా వర్గాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో తమ ఆచారాల ప్రకారం జీవిత చివరి మజిలీని నిర్వహించలేకపోయామనే ఆత్మక్షోభ పలువురిని వెంటాడుతోంది.

ఇబ్బందులు తెచ్చిన మిషన్ కాకతీయ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ కాకతీయ పథకంతో దహన సంస్కారాలకు కొత్త చిక్కువచ్చింది. ఈ పథకంలో భాగంగా చెరువుల అభివృద్ధి పనులు చేపట్టడం, కట్టల మరమ్మతు, ఎత్తు పెంచడం వంటి పనులతో మృతదేహాలను పూడ్చేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెరువుల్లో నీరుచేరడంతో కొత్త ఇబ్బంది మొదలైంది. ఇప్పటికై నా రెవెన్యూ అధికారులు స్పందించి గ్రామాల్లో శ్మశాన వాటికలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

స్థలాలు కేటాయించాలి



మాగ్రామంతో పాటు పరిసర గ్రామాల్లో శ్మశాన వాటికలకు స్థలాలు లేవు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో చెరువు కట్టల వెంట, రోడ్ల పక్కన దహనం చేస్తున్నాం. ఈవిషయంపై అధికారులకు చాలా సార్లు చెప్పాం. అధికారుల స్పందించి శ్మశాన వాటికకు స్థలాలు కేటాయించాలి

-దేశ్‌ముఖ్ రాధిక, సర్పంచ్, బూరుగడ్డ

సర్వే చేయిస్తున్నాం..



మండలంలోని కొన్ని గ్రామాల్లో శ్మశాన వాటికకు స్థలాలు లేని విషయం మా దృష్టికి వచ్చింది. దాని కోసం ప్రభుత్వ స్థలాలను సర్వే చేయిస్తున్నాం. ప్రభుత్వ స్థలం ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపి పైఅధికారుల అనుమతి రాగానే శ్మశానానికి కేటాయిస్తాం.

-చంద్రశేఖర్, తహసీల్దార్, హుజూర్‌నగర్

న్యూస్ బాక్స్

మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో సెప్టెంబర్ 9న జరిగే మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి జయంతి కోరారు. సోమవారం స్థానికంగా న్యాయవాదులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యే విధంగా న్యాయవాదులు చొరవ చూపి జిల్లాలోనే హుజూర్‌నగర్‌ను ప్రథమస్థానంలో ఉంచాలన్నారు. జూనియర్ సివిల్ జడ్జి ఎన్.మంజుల మాట్లాడుతూ ఇటీవల జరిగిన లోక్ అదాలత్‌లో హుజూర్‌నగర్‌ను జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచే విధంగా కృషి చేసిన న్యాయవాదులకు అభినందించారు. సమావేశంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చల్లా కృష్ణయ్య, జక్కుల వీరయ్య, బట్టిపల్లి ప్రవీణ్‌పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ



దాతను సన్మానిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

హుజూర్‌నగర్ : పట్టణంలోని శాఖ గ్రంథాలయానికి స్థానిక రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజ్జి ప్రభాకర్‌రావు రూ.10 వేల విలువైన పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా దాత ప్రభాకర్‌రావును జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్‌రెడ్డి స్థానిక గ్రంథాలయంలో శాలువా, పూలమాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో శాఖ గ్రంథాలయ అధ్యక్షుడు కుంట సైదులు, గ్రంథాలయాధికారి మండవ వీరస్వామి, శ్రీనివాస్‌గౌడ్, కనకారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన



గరిడేపల్లి : ప్రస్తుత పంటల సాగులో రైతులు సేంద్రియ పదార్థాలను ఉపయోగిస్తే అధిక దిగుబడులను సాధించవచ్చునని లయోలా కళాశాల విద్యార్థినులు యశస్వీ, ఇబాజోన్స్, పావని, మహిమా జ్యోతీలు అన్నారు. కేవీకే గడ్డిపల్లి వారి పర్యవేక్షణలో పొనుగోడులో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం పొందుతున్న విద్యార్థినులు సోమవారం రైతు సైదారావు పొలంలో జీవామృతం తయారీ, వినియోగంపై అవగాహన కల్పించారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

హుజూర్‌నగర్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ జాక్టో ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్ పట్ల పూర్తి భరోసా కల్పించాల్సిన బాధ్యత పాలకులదే అయినందున ప్రభుత్వం సీపీఎస్ రద్దుపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి శివయ్య, రామ్మూర్తి, మహబూబ్ బాషా, సోమశేఖర్, శ్రీనివాస్, రవికిషోర్, పి.రామ్మూర్తి, పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

పీఆర్‌టీయూ మద్దతు

నేరేడుచర్ల : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులు చేపట్టే సామూహిక సెలవు ఉద్యమానికి నేరేడుచర్ల, పాలకీడు పీఆర్‌టీ శాఖలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆ సంఘ అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి, నాయిని వెంకటయ్యలు తెలిపారు. సోమవారం వారు నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో పీఆర్‌టీయూ నాయకులు ప్రగడ శేఖర్, చల్లా ప్రభాకర్‌రెడ్డి, వెంకన్న, బాలకృష్ణ, వేణు, గోప, జానయ్య, షఫి, ధర్మరాజు, రవి, లక్ష్మీబాయి, శ్రీనివాస్‌రెడ్డి, కొండయ్య, వీరనారాయణ, కృష్ణయ్య, విజయభాస్కర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, వెంకటరమణ, సైదులు, సూర్యం, జ్యోతి, అనంతరెడ్డి పాల్గొన్నారు.

రిజర్వేషన్లు అమలు చేయాలి

మేళ్లచెరువు : వికలాంగులకు అన్ని రకాల రిజర్వేషన్లు కల్పించాలని చింతలపాలెం మండల వీహెచ్‌పీఎస్ అధ్యక్షుడు చిలక నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆయన సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన వికలాంగుల ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ఈకార్యక్రమంలో మోర్తాల వెంకటరెడ్డి, రవి, సైదులు, కనకయ్య, నాగరాజు, కొండలు, పిచ్చయ్య, సురేష్, ప్రసాద్, జ్యోతి,సైదులు ఉన్నారు.

లోకల్ వాయిస్

బస్సు సౌకర్యం కల్పించాలి



గరిడేపల్లి : గరిడేపల్లి నుంచి కల్మల్‌చెర్వు వరకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలి. గతంలో ఉన్న ఆర్టీసీ బస్సు సౌకర్యం జిల్లాల ఏర్పాటుతో రద్దయింది. మిర్యాలగూడ నుంచి వచ్చే బస్సు ప్రస్తుతం రావటం లేదు. సూర్యాపేట నుంచి కల్మల్‌చెర్వుకు నేరుగా బస్సు సౌకర్యం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

-వీసాల జాన్‌కుమార్

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



సాయిబాబా: అర్జున్‌రెడ్డి
సెల్: 9848698465
శ్రీనివాస : లై
సెల్: 08683-241083

విద్యుత్ అమరవీరులకు నివాళి

నేరేడుచర్ల : 2000 సంవత్సరంలో బాషీర్‌బాగ్‌లో విద్యుత్ పోరాటంలో అమరులైన వారికి సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం నేరేడుచర్లలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.ధనుంజయ నాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి చికలరాజు శ్రీను, ఊదర వెంకన్న, కొమ్రరాజు వెంకట్, నాగరాజు, అబ్బులు, రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధించాలని సీపీఎం మండల కార్యదర్శి ముల్కలపల్లి సీతయ్య అన్నారు. 17 ఏళ్ల క్రితం విద్యుత్ ఉద్యమంలో పాల్గొని అమరులైన వారికి సోమవారం మండలంలోని గోపాలపురంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చీమరి రాజారావు, భిక్షం, తిరపతయ్య, వెంకటేశ్వర్లు, సత్తిబాబు పాల్గొన్నారు.

ఆటో బోల్తా

మేళ్లచెరువు : ఆటో అదుపుతప్పి పల్టీ కొట్టి ఇద్దరు విద్యార్థులకు స్వల్పగాయాలైన సంఘటన సోమవారం చింతలపాలెం మండలం శోభనాద్రిగూడెం వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రేబల్లె నుంచి మల్లారెడ్డిగూడెం వైపు ఆటో వస్తుండగా శోభనాద్రిగూడెం శివారులో అదుపుతప్పి పడిపోయింది. దీంతో ఆటోలో ఉన్న ఇద్దరు పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు స్వల్పగాయాలు అయ్యాయి. వానికి స్థానికంగా ప్రథమచికిత్స చేయించారు.

బాధితురాలికి చెక్కు పంపిణీ

నేరేడుచర్ల : ప్రాథమిక సహకార సంఘం సభ్యుడైన మలిగిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల మృతిచెందాడు. సంఘం అందజేస్తున్న బీమాను ఆయన భార్య సరితకు సోమవారం రూ.10వేల చెక్కును పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి బుచ్చిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రామచంద్రారెడ్డి, పాలకవర్గ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గరిడేపల్లి : ప్రభుత్వం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్‌లపై పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్ కోరారు. సోమవారం గరిడేపల్లి కస్తూరిబా పాఠశాలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో పిట్ట గణేష్, జి.ఇందిర, ఎం.లక్ష్మి, దినారాణి, అంజమ్మ, నాగేంద్ర, అలివేలు, ఖరిష్మబేగం, నాగమణి, మంగమ్మ, చిన్న, ఉమాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గణపతి పూజలు



గరిడేపల్లి : పూజలు చేస్తున్న భక్తులు



మఠంపల్లి : కృష్ణానదిలో నిమజ్జనం చేస్తున్న భక్తులు

హుజూర్‌నగర్/ హుజూర్‌నగర్ రూరల్ /గరిడేపల్లి : నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు సోమవారం కొనసాగాయి. ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాట ప్రదర్శనలు నిర్వహించారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కొన్ని గ్రామాల నుంచి విగ్రహాలను నిమజ్జనానికి కృష్ణానదికి తరలించారు.



హుజూర్‌నగర్ రూరల్‌లో..

మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభం

నేరేడుచర్ల : స్వచ్ఛభారత్ పథకం కింద పాలకీడు మండలంలోని యల్లాపురం, సజ్జాపురంలలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని సోమవారం నేరేడుచర్ల ఎంపీడీఓ నాగపద్మజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యల్లాపురం, సజ్జాపురం సర్పంచ్‌లు మంగమ్మ, ధనమూర్తి, పంచాయతీ రాజ్ జేఈ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు శైలజ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ నాగపద్మజ

కొనసాగుతున్న దళితుల దీక్ష



మఠంపల్లి దీక్షలో మాట్లాడుతున్న రామకృష్ణ

మఠంపల్లి : తమ భూములను స్థానిక సిమెంట్ పరిశ్రమల వారు అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని దళితులు చేపట్టిన రిలే దీక్షలు సోమవారం ఆరోరోజుకు చేరాయి. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు దాశరధి రామకృష్ణ దీక్షలకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. నిరుపేద దళితుల భూములను పరిశ్రమ వారు ఆక్రమించడాన్ని నివారించాలన్నారు. మాజీ సర్పంచ్ గోపురాయపురెడ్డి, శ్రీనివాస్, గోపయ్య, మామిడి వెంకటయ్య, నర్సమ్మ, రామకోటమ్మ, సైదమ్మ, శాంత, తిరుపమ్మ పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలు నూరుశాతం వేయించాలి

మఠంపల్లి : మండలంలోని అన్ని గ్రామాలు, గిరిజన తండాల్లోని 15 సంవత్సరాలలోపు విద్యార్థులతో పాటు బడి బయట పిల్లలకు సైతం నూరు శాతం ఎంఆర్ టీకాలు వేయించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ నిరంజన్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని మట్టపల్లి, రాంచంద్రాపురంతండా, ఎన్‌సీఎల్ హైస్కూల్, భోజ్యాతండా తదితర గ్రామాల్లో స్థానిక పీహెచ్‌సీ వైద్యబృందం చేపట్టిన ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించిన అనంతరం మాట్లాడారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ఫిరోజ్, మధుసూదన్‌రెడ్డి, దయామణి, ప్రభాకర్, బెల్లంకొండ శ్రీను, భాస్కర్, లక్ష్మణ్, నిర్మల, చంద్రకళ, రాధిక, సైదమ్మ, వాణి, భూదేవి, సరిత, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవలంటీర్లు పాల్గొన్నారు.



టీకాలను పర్యవేక్షిస్తున్న నిరంజన్

దేవాలయ భూముల కౌలు చెల్లించాలి



హుజూర్‌నగర్ రూరల్ : దేవాలయ భూములను కౌలుకు చేసుకుంటున్న రైతులు సకాలంలో కౌలును చెల్లించాలని ఈఓ లక్ష్మణరావు అన్నారు. సోమవారం బూరుగడ్డలోని ఆదివరహా లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దేవాలయ భూముల కౌలుదారులైన గోపాలపురం రైతుల ఇళ్లకు ఆయన వెళ్లారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కౌలు కట్టాలని రైతులకు ఇప్పటికే నోటీసులు ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు యరగాని రామస్వామి గౌడ్, రాగంలింగయ్య, యరగాని పూర్ణ, గువ్వల అయోధ్య, పొదిల నాగరాజు, కనకయ్య, రాములు పాల్గొన్నారు.

Zone Guide

టీయూడబ్ల్యూజే-హెచ్-143 కమిటీ ఎన్నిక

గరిడేపల్లి : టీయూడబ్ల్యూజే-హెచ్-143 మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం గరిడేపల్లిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర నాయకులు పి.వెంకటేశ్వర్లు తెలిపారు. అధ్యక్షుడిగా బత్తిని శోభన్‌బాబు, ఉపాధ్యక్షులుగా వల్లపుదాస్ జోష్, అనుముల సైదులు, కానుగ సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా తాటికొండ లక్ష్మణ్, సహాయ కార్యదర్శులుగా కర్నె వేణు, కుక్కునూరి నాగయ్య, పాలెల్లి నరేష్, కోశాధికారిగా విశాఖ, కార్యవర్గ సభ్యులుగా కడియాల సైదిరెడ్డి, మల్లెంపల్లి శివభిక్షం, యల్లావుల వెంకటేశ్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎన్ మూర్తి, త్రిపురం రమేష్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్, కీత రామనాథం, నట్టె కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు : టీయూడబ్ల్యూజే -143 మండల నూతన కమిటీని సోమవారం ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాముల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వరగాని నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఎస్.రమణకుమార్, బుస్సా నర్సింహారావు, కోశాధికారిగా కారింగుల లక్ష్మణ్, సహాయ కార్యదర్శులుగా చింతరెడ్డి గోపిరెడ్డితో పాటు మరికొంతమందిని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

దళిత సంక్షేమ సంఘం కమిటీల ఎన్నిక

హుజూర్‌నగర్ : తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యదర్శిగా పట్టణానికి చెందిన మల్లబోయిన లింగేశ్వరరావును నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాదాసు ఉపేందర్ స్థానికంగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడిగా గుంజ సైదులు, నేరేడుచర్ల మండల అధ్యక్షుడిగా ఒగ్గు సైదులు, చింతలపాలెం మండల మహిళా అధ్యక్షురాలిగా పోతుల కళమ్మలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు సిద్దపంగు రామకృష్ణ, ఎన్.యోబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

పేరు : జగన్‌మోహన్‌రెడ్డి
అంశం : గణపతి ఉత్సవాలు
హోదా : ఎస్‌ఐ



గరిడేపల్లి :

ప్రశ్న : మండలంలో ఎన్ని వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు ?

జవాబు : 18 గ్రామ పంచాయతీల పరిధిలో 100 విగ్రహాలను ఏర్పాటు చేశారు.

ప్రశ్న : గణపతి ఉత్సవాల్లో డీజేలు పెట్టుకోవచ్చా..?

జవాబు : డీజేలకు ఎటువంటి అనుమతి లేదు. ఎవరైనా ఏర్పాటు చేస్తే వాటిని సీజ్ చేస్తాం.

ప్రశ్న : నిర్వాహకులు ఎలాంటి అనుమతులు తీసుకోవాలి ?

జవాబు : విగ్రహాలు ఏర్పాటు చేసేవారు వారి పూర్తి వివరాలు ఇవ్వాలి. విద్యుత్, మైక్ ఏర్పాటు అనుమతి తీసుకోవాలి.

ప్రశ్న : మండలంలో బందోబస్తు ఏర్పాటు చేశారా ?

జవాబు : పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామగ్రామాన బందోబస్తు నిర్వహిస్తున్నాం. నిర్వాహకులు ప్రజలు సహకరించి సమాచారం అందించాలి.

ప్రశ్న : ప్రజలకు మీరిచ్చే సలహాలు సూచనలు ఏమిటి ?

జవాబు : గణపతి ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలి. ఘర్షణలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తాం. నిమజ్జనానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ప్రాంతాలకు మాత్రమే వెళ్లాలి. వినాయక మండపాల నిర్వాహకులు సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్స్‌లు, మైక్‌లు ఏర్పాటుచేయాలనుకుంటే తప్పకుండా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలి. అసభ్యకరమైన నృత్యాలు చేస్తే కేసులు నమోదు చేస్తాం.



కోదాడ : పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో మట్టిరోడ్డు చిన్న వర్షం వచ్చినా నడవడానికి వీలు లేకుండా ఉంది. ఇక్కడ సీసీ రోడ్డు నిర్మించాలి.

ఫొటో పంపినవారు : సురేష్‌కుమార్, కోదాడ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

స్వచ్ఛత వైపు అడుగులు

- ఓడీఎఫ్ మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక
- బహిరంగ మలవిసర్జనపై ప్రజలకు అవగాహన
- 4,770 మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు

కోదాడఅర్బన్ :

ఉమ్మడి కోదాడ మండలాన్ని బహిరంగ మల విసర్జన రహిత మండలంగా (ఓడీఎఫ్) మండలంగా మార్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు మరుగుదొడ్ల ఆవశ్యకత, బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నారు. గ్రామాల వారీగా మరుగుదొడ్లు లేనివారి వివరాలు సేకరించి, వారికి స్వచ్ఛ భారత్ పథకం కింద మరుగుదొడ్లు నిర్మించుకోవాలని వివరిస్తున్నారు.

కార్యాచరణ ఇలా..

కోదాడ, అనంతగిరి మండలాల పరిధిలోని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామాల వారిగా ఇప్పటికే ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో సర్వే నిర్వహించి మరుగుదొడ్లు నిర్మించుకోని ఇళ్ల వివరాలను సేకరించారు. ఉమ్మడి కోదాడ మండలంలో మొత్త 18,190 నివాసాలు ఉండగా అందులో ఇప్పటికే 13,520 నివాసాల్లో మరుగుదొడ్లు ఉన్నట్లు గుర్తించారు. మిగిలిన 4,770 నివాసాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టారు.

కమిటీల ఏర్పాటు

ఇందుకోసం గ్రామస్థాయిలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సంఘబంధం సభ్యులతో గ్రామ పారిశుద్ధ్య కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులు ఆయా గ్రామాల్లో మరుగుదొడ్లు లేనివారికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వివరాలను తెలియజేసి నిర్మాణాలు చేసుకునేటట్లు చేయాలి.

మరుగుదొడ్డికి రూ.12 వేలు..

నిర్మాణం ప్రారంభించిన వారికి బేస్‌మెంట్ లెవల్‌లో రూ.6వేలు, నిర్మాణం పూర్తయిన తరువాత రూ.6వేలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తారు. అంతే కాక నిర్మాణాలకు జియో ట్యాగింగ్ చేస్తూ పర్యవేక్షిస్తున్నారు. ఈ గ్రామస్థాయి కమిటీలను ఎంపీడీఓ ఆధ్వర్యంలో మండలస్థాయిలో పారిశుద్ధ్య కమిటీ పరిశీలిస్తూ వారికి కావాల్సిన సహాయ, సహకారాలను అందజేసేలా ప్రణాళిక రూపొందించారు.

అక్టోబర్ 2 నాటికి..

ఈ పథకం కింద అక్టోబర్ 2నాటికి కనీసం 2,500 మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రారంభించేందుకు చర్యలు



శంకుస్థాపన చేస్తున్న ఎంపీడీఓ

తీసుకుంటున్నారు. ఈ ప్రక్రియ సమగ్రంగా పూర్తయితే త్వరలోనే ఉమ్మడి కోదాడ మండలాన్ని ఓడీఎఫ్ మండలంగా అధికారులు ప్రకటించనున్నారు.

ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దుతాం..



మరుగుదొడ్లు నిర్మించుకునేలా ప్రజలకు అవగా హన కల్పిస్తున్నాం. గ్రామస్థాయిలో పారిశుద్ధ్య కమిటీలను ఏర్పాటు చేసి నిర్మాణాలను వేగవంతం చేస్తున్నాం. త్వరలోనే కోదాడను ఓడీఎఫ్ మండలంగా ప్రకటించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

–ఎన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఎంపీడీఓ

న్యూస్ బాక్స్

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

కోదాడఅర్బన్ : స్వచ్ఛభారత్ పథకం కింద ఉమ్మడి కోదాడ మండలంలోని అన్ని గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోదాడ ఎంపీడీఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి కోరారు. అనంతగిరిలో మరుగుదొడ్ల నిర్మాణాలకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ పల్లపు శ్రీనివాస్, ఎంపీటీసీ కొండపల్లి వాసు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



మునగాల : శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

చిలుకూరు : ప్రతి ఇంట్లో వ్యక్తి గత మరుగుదొడిని తప్పని సరిగా నిర్మించుకోవాలని ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు సూచించారు. చెన్నారిగూడెం గ్రామ సభలో మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్ గంటా శ్రీనివాస్ రావు, సొసైటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, కార్యదర్శి పూల శ్రీను, పాల్గొన్నారు.

మునగాల : విజయరాఘవపురం గ్రామాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని గ్రామం(ఓడిఎఫ్)గా తీర్చి దిద్దే కార్యక్రమంలో భాగంగా సోమవారం 95మరుగుదొడ్లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దొంగరి నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కత్తి కోటయ్య, ఎంపీటీసీ సభ్యురాలు బత్తుల ఉష, పంచాయతీ కార్యదర్శి ఎండీ.అన్వర్ పాషా పాల్గొన్నారు.

ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మునగాల : ఒక్క టీకాతో రెండు వ్యాధులను నయం చేయవచ్చని రేపాల ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి పోరెడ్డి వెంకటపాపిరెడ్డి తెలిపారు. సోమవారం కలకోవ జెడ్పీ, పాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా టీకాలను వేశారు. కార్యక్రమంలో ఎస్ఐ గడ్డం నగేష్, సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ,వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నట్లు వైద్యాధికారి తెలిపారు.

విద్యుత్ అమరవీరులకు ఘన నివాళి

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

కోదాడఅర్బన్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా ఉద్యమం చేస్తున్న ఉద్యమకారులపై నాటి చంద్రబాబు ప్రభుత్వం అమానుషంగా కాల్పులు జరిపించిందని, ఆనాడు విద్యుత్ పోరాటంలో అమరులైన వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం, సీపీఐఎంఎల్–న్యూడెమోక్రసీ నాయకులు అన్నారు. విద్యుత్ ఉద్యమకారులపై కాల్పులు జరిపి 17ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారంపట్టణంలోని సుందరయ్య భవన్‌లో సీపీఎం, లాల్‌బంగ్లాలో సీపీఐఎంఎల్‌– న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో వారి వర్ధంతి కార్యక్రమాలను వేర్వేరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న ఆయా పార్టీల నాయకులు అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాలలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముల్కలపల్లి రాములు, న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బాదె రాము, ఆయా పార్టీల నాయకులు ధరావత్ రవినాయక్, మట్టపల్లి సైదులు, కుక్కడపు ప్రసాద్, ఏనుగుల వీరాంజనేయులు, ఎం.ముత్యాలు, ఎస్.రాధాకృష్ణ, వెలిదె పద్మావతి, సూర్యనారాయణ, ధనాకుల శ్రీకాంత్, పల్లపు శ్రీనివాస్, లక్ష్మయ్య, ఉదయగిరి, తిరుమలరావు, మట్టయ్య, రామిరెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.



సుందరయ్య భవన్‌లో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

మోతె : సమాన సనికి సమాన వేతనం కల్పించాలని సాక్షర భారత్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దనపెల్లి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్ల నిరవధిక సమ్మె సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం తమతో గత పది సంవత్సరాల నుంచి పనులు చేయించుకొని కనీస వేతనం అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి నుంచి జరిగే రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఎంపీడీఓకు అందజేశారు.



బహిరంగ నోటీసు

ఇందుమూలముగా నాక్లయింటు అయిన మల్లెల ఇందిరాప్రియదర్శిని భర్త రామయ్య రెడ్లకుంట గ్రామం, కోదాడ మండలం, సూర్యాపేట జిల్లా అనువారి సంజాయిషీ మేరకు సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా.

సూర్యాపేట జిల్లా తమ్మరబండపాలెం గ్రామ పంచాయతి పరిధిలో సర్వే నెంబరు 393 మింజుమలై ప్లాటు నెం.56 దాఖలా చ.గ.222.2 ఖాళీ నివేశన స్థలము హద్దులు : ఉత్తరం: ప్లాటు నెంబరు 57 స్థలం, దక్షిణం: ప్లాటు నెంబరు 55 స్థలం, తూర్పు: 24 అడుగుల గ్రామ పంచాయతీ రోడ్డు, పడమర: కొత్తమాసు పుల్లయ్య వగైరాల భూమి గల దానిని సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ వాస్తవ్యులు అయిన బుడిగెం నరేష్, తండ్రి లక్ష్మీనారాయణ గారి నుండి నా క్లయింటు కొనుగోలు చేసి సరియైన విక్రయ అగ్రిమెంటు పొందియున్నారు. సదరు ఆస్తి తనకు రిజిస్టరు క్రయ దస్తావేజు నెంబరు 6804/2010 ద్వారా సంక్రమించినది అని అట్టి ఒరిజినల్ దస్తావేజు ఎక్కడో పోగొట్టుకొనియున్నారని, ఎక్కడా తాకట్టు పెట్టియుండలేదని, ఎవరికీ అన్యాక్రాంతము చేయలేదని అట్టి దస్తావేజు నఖలు చూపించియున్నారు. అన్ని పత్రములు పరిశీలించిన పిదప ఇట్టి ఆస్తిని కొనుగోలు చేయుటకు నా క్లయింటు సిద్ధపడినారు. సదరు లావాదేవికి సంబందించి ఎవరికైననూ అభ్యంతరములు ఉన్న యెడల అట్టి వ్యక్తులు ఈ క్రింద చూపబడిన చిరునామాకు ఇట్టి ప్రకటన వెలువడిన తేది నుండి 15 రోజులలో తెలియజేసుకొనగలరు. లేనిచో ఎవరికిని ఎట్టి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింటు సదరు లావాదేవిని రిజిస్టరు చేయించుకొనెదరు. రిజిస్టరు చేయించుకున్న తరువాయి దాఖలు చేయు ఎట్టి అభ్యంతరములు నా క్లయింటును బాద్యుడిని చేయజాలవు.

ఇట్లు : **ఉయ్యాల నర్సయ్య**
న్యాయవాది, కోదాడ, సూర్యాపేట జిల్లా
ఫోన్: 9848123417

తేది: 29.08.2017
కోదాడ

12
మన కోదాడ
సాక్షి సూర్యాపేట
మంగళవారం । ఆగస్టు । 29 । 2017

వెండితెర



అర్జున్‌రెడ్డి : శ్రీనివాస
ఫిదా : రంగా
జయ జానకినాయక : శకుంతల
వీఐపీ–2 : వెంకటేశ్వర
వివేకం : సాయికృష్ణ
ఆనందో[బ్రహ్మ : కృష్ణప్రియ

లంబోదరుడికి పూజలు



కోదాడ : పూజలో పాల్గొన్న బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ : అన్నదానం చేస్తున్న చైర్‌పర్సన్ అనిత

కోదాడ/ చిలుకూరు/ మునగాల / నడిగూడెం/మోతె : నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నారు. మండపాల వద్ద సాంస్కృతి ప్రదర్శనలు ఇస్తున్నారు. కొన్ని గ్రామాల్లో విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.



చిలుకూరు : బేతవోలులో నిమజ్జనానికి వెళ్తూ..



నడిగూడెం : కాగితరామచంద్రాపురంలో..



మోతె : మట్టి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత

కోదాడఅర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి బొలెరో వాహనంలో పశువులను అక్రమంగా తరలిస్తుండగా సోమవారం కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. కోదాడ రూరల్ ఎస్ఐ విజయ్‌ప్రకాశ్ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్ర సరిహద్దులోని రామాపురం క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు తనిఖీ చేపట్టారు. బొలెరో వాహనంలో ఆంధ్రప్రదేశ్ నుంచి 14 పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి వాహనాన్ని సీజ్ చేసి పశువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనలో పశువులను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

కోదాడఅర్బన్ : గుడిబండకు చెందిన మత్స్య కార్మిక సంఘం నాయకుడు కందరబోయిన పుల్లయ్య(60) ఆదివారం, చింతా హనుమారెడ్డి (65) ఇటీవల మృతిచెందారు. వారిరువురు కోదాడ సహకార సంఘంలో సభ్యులు కావడంతో వారి కుటుంబాలకు సంఘం తరుపున రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేశారు. సోమవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులకు డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, పీఏసీఎస్ తోట జ్యోతిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట శ్రీను, హసన్ అలీ, నాగరాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.నిర్మల సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ సురేంద్ర మోహన్‌కు వినతి పత్రం అందచేశారు. ఆమె వెంట మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి.జలీల్, టీఆర్ఎస్ నాయకులు నూనె నాగన్న, కాసాని వెంకన్న, గుండు విజయరామారావు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

సామూహిక సెలవును జయప్రదం చేయాలి



చిలుకూరు : పోస్టర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, నాయకులు

మునగాల : పాతపెన్షన్ విధానాన్ని అమలుచేయాలని సెప్టెంబర్ 1న ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలు చేపట్టిన సామూహిక సెలవు దినాన్ని విజయవంతం చేయాలని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పప్పుల వీరబాబు, తొగరు శ్రీనివాసరావు, ఎర్రా అంజన్ రెడ్డి, సైదులు, లాల్, గోపిరెడ్డి పాల్గొన్నారు.

చిలుకూరు : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఆ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కొల్లు దామోదర్‌రావు, మండల అధ్యక్షుడు ఆరె నాగరాజు, ప్రధాన కార్యదర్శి ముదిగొండ సురేష్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

చిలుకూరు : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జై గౌడ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు సురగాని లింగయ్య గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం చిలుకూరులో విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో విఫలమైందని ఆరోపించారు.

నడిగూడెం : సెప్టెంబరు ఒకటో తేదీన టీఎస్‌సీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సామూహిక సెలవు దినాన్ని విజయవంతం చేయాలని పలువురు నాయకులు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఆ కార్యక్రమానికి సంబందించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కొండపల్లి గోపాలక్రిష్ణ, దున్నా వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'అధికార పార్టీ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి'

మునగాల : మండలంలో అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యుడు దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి అధ్యక్షతన జరిగని సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సీపీఎం కార్యకర్తలపైన అధికార పార్టీ నాయకులు తప్పుడు కేసులు బనాయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. తప్పుడు విధానాలను అవలంబిస్తున్న అధికార పార్టీకి తగిన విధంగా బుద్ధి చేప్పేందుకు సీపీఎం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్వరరావు, శ్రీరాములు,జానయ్య, వెంకటరెడ్డి, స్వరాజ్యం, రంగయ్య, గోగిరెడ్డి వెంకటరెడ్డి, అనంతు గుర్వయ్య, బోళ్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

Zone Guide

రేపటిలోగా అకౌంట్ నంబర్లు ఇవ్వాలి

నడిగూడెం : 2016–17 ఏడాదికి గాను ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఎంపికైన అభ్యర్థులు ఈనెల 30లోపు మండల పరిషత్ కార్యాలయంలో తమ జీరో అకౌంట్ నంబర్ జిరాక్స్ పత్రాలను ఇవ్వాలని ఎంపీడీఓ తోకల శాంతకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేటినుంచి గ్రామసభలు

చిలుకూరు : మండలంలోని ఆయా గ్రామాల్లో నేటి నుంచి ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికపై గ్రామ సభలు నిర్వహించనున్నట్లుగా ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ సోమవారం విలేకరులకు తెలిపారు. 29వ తేదీన చిలుకూరు, బేతవోలు, 30న నారాయణపురం, పోలేనిగూడెం, 31న సీతారాంపురం, చెన్నారిగూడెం, ఆచార్యులగూడెం గ్రామాల్లో, వచ్చే నెల ఒకటవ తేదీన రామాపురం, కొండాపురం, జెర్రిపోతులగూడెం గ్రామాల్లో నిర్వహించనున్నట్లుగా తెలిపారు.

రూ.125 విద్యుత్ మీటర్

చిలుకూరు : నూతనంగా కరెంట్ మీటర్ కావాల్సిన వారు రూ.125 చెల్లిస్తే మీటర్ మంజూరు చేయనున్నట్లుగా మండల ట్రాన్స్‌కో ఏఈ సైదా తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం వ్యవసాయ పోలాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నందు ఆటోమెటిక్ స్టాటర్లు తొలగించాలని కోరారు.

శ్మశానవాటిక నిర్మాణానికి శంకుస్థాపన

మునగాల : గణపవరంలో నిర్మించనున్న శ్మశాన వాటిక పనులకు సర్పంచ్ చందా నాగేశ్వరమ్మ, ఎంపీడీఓ నంద్యాల ప్రేమ్‌కరణ్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చందా నాగేశ్వరమ్మ మాట్లాడుతూ శ్మశానవాటిక నిర్మాణానికి ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ వెంకన్న, ఫీల్డ్ అసిస్టెంట్ దాసరి విజయలక్ష్మి, పీఆర్ ఏఈ రాము, సొసైటీ డైరెక్టర్లు చంద్రయ్య, లింగారెడ్డి, మాజీ సర్పంచ్ రామనర్సిరెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పేరు : గోపతి గోపయ్య
అంశం : మధ్యాహ్న భోజనం
హోదా : ఎంఈఓ, కోదాడ

కోదాడఅర్బన్ :

ప్రశ్న : కోదాడ, అనంతగిరి మండలాల్లో మధ్యాహ్న భోజనం సక్రమంగా అందుతున్నదా ?

జవాబు : అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగానే అందుతున్నది.

ప్రశ్న : మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యంపంపిణీ చేస్తున్నారా?

జవాబు : మధ్యాహ్న భోజన పథకానికి అన్ని పాఠశాలలకు సన్న బియ్యాన్ని సకాలంలో అందిస్తున్నాం.

ప్రశ్న : అన్ని పాఠశాలలకు వంట గదులు ఉన్నాయా?

జవాబు : కోదాడ, అనంతగిరి మండలాల పరిధిలోని దోరకుంట, నల్లబండగూడెం, అనంతగిరి బీసీ కాలనీలలోని పాఠశాలలకు మాత్రమే ప్రస్తుతం వంటగదులు లేవు. ఈ పాఠశాలల్లో ఉపాధి హామీ పథకం కింద వంటగదుల నిర్మాణానికి నిధులు మంజారయ్యాయి. వీటిలో అనంతగిరి బీసీకాలనీ ప్రాథమిక పాఠశాలలో వంటగది నిర్మాణం జరుగుతున్నది.

ప్రశ్న : మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా?

జవాబు : విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనాన్ని అందిస్తున్నాం. వారంలో మూడురోజులు గుడ్డు, మిగిలిన రోజుల్లో ఇతర కూరలను భోజన ఏజెన్సీలు అందజేస్తున్నారు.

ప్రశ్న : మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు బిల్లులు చెల్లిస్తున్నారా?

జవాబు : రెండు మండలాల్లో 83 భోజన ఏజెన్సీలు ఉన్నాయి. వీటిలో 174 మంది పనిచేస్తున్నారు. వారికి నెలనెలా బిల్లులను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం.





తిరుమలగిరి : నూతనకల్ మండలం శిల్పకుంట్లలో కొద్దిపాటి వర్షానికే వీధులన్నీ బురదమయమవుతున్నాయి. గ్రామస్తులు వీధుల్లోకి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

ఎన్నాళ్లీ ఎదురుచూపులు..!

- 26 ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని జూనియర్ కళాశాల
- ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- ఉపముఖ్యమంత్రి ప్రకటనతో తల్లిదండ్రుల్లో ఆనందం

తిరుమలగిరి :

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం 1991లో వేసిన శిలాఫలకం 26 సంవత్సరాలుగా ఎదురు చూస్తూనే ఉంది. ప్రతిసారి ఎన్నికల సమయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రచార అస్త్రంగా మారింది. కానీ కళాశాల ప్రారంభానికి మాత్రం నోచుకోవడం లేదు. మండలంలోని వివిధ గ్రామాల్లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రతి సంవత్సరం వెయ్యికి పైగానే ఉన్నారు. వీరికి ప్రభుత్వ జూనియర్ కళాశాల అందుబాటులో లేకపోవడంతో ఆర్థికంగా భారమైనప్పటికీ ప్రైవేట్ కళాశాలల్లో, ఇతర ప్రాంతాలకు వెళ్లి చదవాల్సి వస్తుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు 1991లో అప్పటి రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి సంతోష్‌రెడ్డి, భూగర్భ జలవనరుల శాఖ మంత్రి దామోదర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రతి సంవత్సరం కళాశాల ప్రారంభమవుతుందని చెబుతున్న ప్రజాప్రతినిధులు, అధికారుల మాటలు నీటి మూటలుగానే మారుతున్నాయి.



జూనియర్ కళాశాల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకం

ఉపముఖ్యమంత్రి హామీతో చిగురించిన ఆశలు

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఈనెల 22న మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో ఈ ప్రాంత విద్యార్థుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచైనా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పడితే విద్యార్థులకు కొంతైనా ఆర్థిక భారం తగ్గి కళాశాల విద్య అందుతుందని వి ద్యార్థుల తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

న్యూస్ బాక్స్

రాజకీయ ఒత్తిడితోనే పోస్టాఫీసు తరలింపు



ఫణిగిరిలో మాట్లాడుతున్న సంకినేని

నాగారం : రాజకీయ ఒత్తిడితోనే ఫణిగిరిలోని పోస్టాఫీసును నాగారం మండల కేంద్రానికి తరలించారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఫణిగిరిలో గ్రామపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహారదీక్షకు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, జీడీ భిక్షం, చిరంజీవి, శంకర్, సాయిబాబు, భూపాల్‌రెడ్డి, ఈశ్వర్, జనార్దన్, సలేంద్రచారి, అబీబ్ పాల్గొన్నారు.

విద్యుత్ అమర వీరులకు సంతాపం

తిరుమలగిరి : బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అమరులైన వారికి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కడెం లింగయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టులు ముందుంటారన్నారు. బషీర్‌బాగ్ కాల్పులు జరిగి 17 సంవత్సరాలైన సందర్భంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు నాగరాజు, కేవీపీఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర గణేష్, బి.శ్రీనివాస్, భిక్షం, పరమేష్, సోమయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

డిక్షనరీల పంపిణీ

నాగారం : చదువుకు పేదరికం అడ్డుకాదని తుంగతుర్తి సీఐ శ్రీనివాస్, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు పోలే గాంధీలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిక్షనరీలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్, కర్ణాకర్, యాకమల్లు, రాజేందర్, వనితారెడ్డి, హరిత, సెరిన్, జగన్, పాల్గొన్నారు.

తుంగతుర్తి : ప్రతిఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉండాలని అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు పోలే గాంధీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలిక పాఠశాలలో దాత సంకినేని కృష్ణారావు అందజేసిన డిక్షనరీలను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

అర్వపల్లి : రామన్నగూడెం గ్రామ రేషన్ డీలర్‌గా పాత డీలర్ మందుల అంజమ్మను కొనసాగించొద్దని కోరుతూ సోమవారం గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆమె ధాన్యంలో రేషన్ బియ్యాన్ని కలిపి వ్యాపారికి అమ్మ డం, సరుకులు సరిగా సరఫరా చేయకపోవడంతో సస్పెండ్ చేశారని, ఆమెను తొలగించి కొత్త వారిని నియమించాలన్నారు. ధర్నా అనంతరం తహసీల్దార్ పులి సైదులు, సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ సురేంద్రమోహన్‌కు వినతిపత్రం అందజేశా రు. కార్యక్రమంలో ఎంపీటీసీ రేఖ ల రాణి, సైదులు, సైదులు, సోంనర్సయ్య, ముత్తయ్య, సోమయ్య, భిక్షం, రాములు, వీరయ్య, నాగ య్య, సైదమ్మ, కమలమ్మ, రాములమ్మ, బుజ్జమ్మ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న రామన్నగూడెం గ్రామస్తులు

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

అర్వపల్లి : ఆపదలో ఉన్న టీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్ అన్నారు. సోమవారం కాసర్లపహాడ్‌లో పార్టీ కార్యకర్తలు కునుకుంట్ల అనసూర్య, గంజి విశ్వనాథం మరణించడంతో వారి భౌతికకాయానికి పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. అనంతరం అనసూర్య కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదగాని నాగమ్మ, మహేష్, రామలింగయ్య, దబ్బేటి అంజయ్య, లొడంగి నాగరాజు, లింగంపల్లి విజయ్, కసన బోయిన వెంకన్న, తిర్పతయ్య, మచ్చ వెంకన్న, యాదగిరి, వెంకన్న, బాష, సాయిలు, అంజయ్య పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దావుల వీరప్రసాద్ తదితరులు

సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్(తుంగతుర్తి) : భూ రికార్డులను నూతనంగా రూపొందించడం కోసం నిర్వహిస్తున్న గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎన్. అరుణజ్యోతి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. భూసంబంధ సమస్యల పరిష్కారం కోసం ఈ నేటి నుంచి 31 వరకు నూతనకల్, చిల్పకుంట్ల, ఎర్రపహాడ్, సెప్టెంబర్ 1, 2న బిక్కుమళ్ల, దిర్శనపల్లి, తాళ్లసింగారం, 3 నుంచి 6 వరకు పెదనెమిల, లింగంపల్లి, గుండ్లసింగారం, యడవెల్లి, 7న మాచనపెల్లి, మిర్యాల, వెంకెపల్లి గ్రామాల్లో నిర్వహించే సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లోకల్ వాయిస్

మద్దతు ధర కల్పించాలి



మద్దిరాల : ఆరుగాలం కష్టపడి పండించిన పెసర పంట పూత సమయంలో వర్షాలు సకాలంలో కురువక పంట ఎక్కువ పండలేదని, తీరా పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు అతిగా కురువడం(ముసురు) వల్ల పెసళ్లు పనికి రాకుండాపోయాయి. పెసర పంటాకు మద్దతు ధరను రూ.4 వేలు కాకుండా రూ.10 వేలు ఇవ్వాలి.

- ముక్కాల అవిలమల్లు, కుక్కడం

దోమలను అరికట్టాలి



దోమల కారణంగా అనేక మంది ప్రజలు, చిన్న పిల్లలు విష జ్వరాల బారిన పడుతున్నారు. ఎక్కడ చూసినా విపరీతమైన దోమలు ఉన్నాయి. అధికారులు వెంటనే స్పందించి మురుగు కాలువల వెంట దోమల నివారణ మందులను పిచికారీ చేసి విష జ్వరాలను అరికట్టాలి. ప్రతి గ్రామంలో 104 సేవలను ప్రతినెల అందేలా అధికారులు చొరవ తీసుకోవాలి.

- పాక మధు, కుక్కడం

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

వర్గీకరణ కోసం ఉద్యమించాలి

తిరుమలగిరి : పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని తెలంగాణ మాదిగ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వంగాల విజయ్ డిమాండ్ చేశారు. సోమవారం మాలిపురంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణ బిల్లు కోసం ప్రతి దళితుడు ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గిరి, కృష్ణ, మహేష్, శరణ్, శ్రీకాంత్, వంశీ, పవన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

మద్దిరాల : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే సామూహిక ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఇఏ జిల్లా ఉపాధ్యక్షుడు పోలిసెట్టి ఉపేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ఇఏ మండల అధ్యక్షుడు గన్నా రాజీవ్, యోగీశ్వర్, యాదగిరి, శ్యాంసుందర్, పి.వెంకటేశ్వర్లు, వెంకన్న, మురళి, మధుకుమార్, అరిఫాబేగం, వెంకటేశ్వర్లు, బుచ్చిమల్లు, పాష పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి

అర్వపల్లి : గ్రామపంచాయతీల్లో తాత్కాలిక ఉద్యోగులుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయపల్లి వీరయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఊట్కూరి భీముడు, ఉపాధ్యక్షుడిగా కుంభం రాంమ్మూర్తి, కార్యదర్శిగా ఖమ్మంపాటి రవీందర్‌గౌడ్, సహాయ కార్యదర్శిగా బైరబోయిన నర్సయ్య, కోశాధికారిగా ఉయ్యాల నర్సయ్య, సభ్యులుగా సాయిని యాగానందం, జలేందర్, శ్రీరాములు, సైదులు, పూలమ్మ, లక్ష్మి ఎన్నికయ్యారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

నూతనకల్(తుంగతుర్తి) : కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కేజీబీవీ పాఠశాలలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల కాంట్రాక్ట్ యూనియన్ జిల్లా కోశాధికారి జ్యోతి మాట్లాడుతూ కేజీబీవీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల కాంట్రాక్ట్ వర్కర్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లలిత, మల్లిక, సునంద, అనిత, ఊర్మిల, మంజుల, పుల్లమ్మ, కవిత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా పూజలు

నియోజకవర్గ వ్యాప్తంగా వాడవాడలా విఘ్నేశ్వరుడికి సోమవారం భక్తులు పూజలు చేశారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన అన్నదాన కార్య క్రమంలో మాజీమంత్రి దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు ప్రత్యేక పూజలు చేశారు.

- అర్వపల్లి/ తిరుమలగిరి/ నాగారం/ తుంగతుర్తి



తుంగతుర్తిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఆర్



తిరుమలగిరిలో పూజలు చేస్తున్న భక్తులు



అర్వపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

నాగారం : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాదిగ విద్యార్థి జేఏసీ చైర్మన్ గద్దల అంజిబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోని రాగానే మూడు నెలల్లో ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనంతరం నాగారం బంగ్లాలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావుకు ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేలా కృషి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. సమావేశంలో తెలంగాణ మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మిట్టగడ్డుల రమేష్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిప్పలపల్లి అమర్, నాయకులు పేరాల ప్రవీణ్, కొమ్ము జనార్దన్, సురేష్, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సంకినేనికి వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

పిల్లలందరికీ ఎంఆర్ టీకా వేయించాలి

నాగారం : తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తట్టు, రుబెల్లా టీకాలను తప్పక వేయించాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సూరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పసునూర్, పస్తాల, శాంతినగర్, లక్ష్మాపురం గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఎంఆర్ టీకాల ద్వారా న్యూమోనియా, డయేరియా, ఇతర ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లల్ని కాపాడుకోవచ్చన్నారు. ఒక టీకాతో రెండు వ్యాధులు దూరమవుతాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఈఓ నర్సయ్య, వైద్య సిబ్బంది జానకమ్మ, స్వాతి, భారతి, రజిత, స్వప్న, సుజాత, పాల్గొన్నారు.

తుంగతుర్తి : ప్రతిఒక్కరూ తట్టు, రుబెల్లా వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని డాక్టర్ కృష్ణ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని తుంగతుర్తి, రావులపల్లి, మానాపురం, ఏనే కుంటతండ, చౌళ్లతండాల్లోని ఆయా పాఠశాలల్లో నిర్వహించిన ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సముద్రాల సూరి, నర్సయ్య, వినోద, సోమయ్య, చారి, జానకమ్మ, భారతి, రూప, కమల, దేవేంద్ర, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం తట్టు, రుబెల్లా టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం జయమ్మ మాట్లాడుతూ ఈ టీకా వేయించడం వల్ల ఈ రెండు వ్యాధులు దరి చేరవన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రావు, ఆశ వర్కర్ సుభద్ర, అంగన్‌వాడీ టీచర్ అమృత, మంజులా, సుమన్, బాలక్రిష్ణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో విద్యార్థులకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

Zone Guide

టీయూడబ్ల్యూజే మండల కమిటీ ఎన్నిక



ఎస్‌కె భాషా



ఇరేటి అంజి

నాగారం : టీయూడబ్ల్యూజే హెచ్ -143 మండల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎస్‌కె.భాషా, ప్రధాన కార్యదర్శిగా ఇరేటి అంజయ్య, ఉపాధ్యక్షుడిగా గడ్డం రాములు, డి.వీరలక్ష్మణరావు, కోశాధికారిగా కడియం సతీష్, సహాయ కార్యదర్శులుగా శ్రీకాంత్, సాయిని ఉప్పలయ్యలను ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు సులుగూరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి సుధీర్‌రెడ్డిలు నియామకపత్రాన్ని అందజేశారు. జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షుడు సైదుల మల్లికార్జున్, మహేశ్, మహేందర్ హర్షం వ్యక్తం చేశారు.

నేడు అర్వపల్లికి మంత్రి రాక

అర్వపల్లి : అర్వపల్లిలో మంగళవారం జరిగే పాడి పశువుల బీమా పథకం ప్రారంభం, మేలుజాతి పశువుల ప్రదర్శన సభకు రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌లు హాజరవుతారని ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంట్ల సురేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బీమా పథకం సభకు రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

విశ్వ బ్రాహ్మణ కమిటీ ఎన్నిక

మద్దిరాల : మండల పరిధిలోని మద్దిరాల గ్రామంలో సోమవారం విశ్వ బ్రాహ్మణ గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు కట్కోజు నాగరాజు ఆధ్వర్యంలో ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో గ్రామశాఖ అధ్యక్షుడిగా హసనాబాద వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి తేలుకుంట్ల అంజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముడుపు సతీష్, మారోజు శేఖరాచారి, హరీశ్, నరేశ్, లక్ష్మయ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రుూన్సీ

అంశం : పంటల సాగు

మండల వ్యవసాయ అధికారి



ప్రశ్న : వరిలో ఏలాంటి వంగడాలు సాగుచేసుకోవాలి.?

జవాబు : వరిలో ఆగస్టులో తక్కువ కాలపరిమితి గల వంగడాలు సాగు చేసుకోవాలి.

ప్రశ్న : గ్రామాల్లో భూసార పరీక్షలు చేయించారా..?

జవాబు : మండలంలోని అన్ని గ్రామాల్లో భూసార పరీక్షలు చేయించాం.

ప్రశ్న : ప్రభుత్వం నుంచి భూసార పరీక్షా కిట్లు వచ్చాయా.?

జవాబు : మండలానికి రెండు భూసార కిట్లు వచ్చాయి. వాటిని ఏర్పాటు చేశాం.

ప్రశ్న : సమగ్ర సర్వే ఆన్‌లైన్ ఎంత వరకు పూర్తయ్యింది?

జవాబు : సమగ్ర సర్వే 57 శాతం పూర్తయ్యింది. త్వరలోనే పూర్తిచేస్తాం

ప్రశ్న : రైతులకు కల్లం పట్టాలు పంపిణీ చేశారా?

జవాబు : మండలానికి 150 కల్లం పట్టాలు వచ్చాయి. వాటిని రైతులకు పంపిణీ చేశాం.

ప్రశ్న : రైతులకు మీరిచ్చే సలహాలు?

జవాబు : రైతులు తప్పనిసరిగా పంటలకు బీమా చేసుకోవాలి. పంట చేలల్లో చీడ పురుగులు ఆశించకుండా ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.